స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 154 | శుక్రవారం, 23 అక్టోబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| | VOLUME : 2 | ISSUE : 154 | FRIDAY, OCTOBAR 23, 2026 | | PAGES : 12 | RS : 5-00 |


## మహిళ ప్రాణం తీసిన మాంజా

**బెంగళూరు:** గాలిపటాన్ని ఎగురవేసేందుకు ఉపయోగించే మాంజా గొంతుకు చుట్టుకుకోవడంతో స్కూటర్‌పై వెళుతున్న మహిళ ప్రాణాలు కోల్పోయింది ఈ విషాద సంఘటన కర్ణాటకలోని హుబ్బళిలో గురువారం చోటు చేసుకుంది. భరత్ నగర్‌కు చెందిన విద్య మంజునాథ్ గౌడ(38) ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు.

## ముదిరాజ్‌లు

# బీసీ-ఏలోకి!

- అందర్నీ ఒప్పించి మారుస్తాం
- న్యాయ నిపుణులను సంప్రదిస్తాం
- వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం
- సంక్షేమం నాది, ఎన్నికల బాధ్యత మీది
- ఇందిరమ్మ ఇల్లు కట్టని ఊర్లో ఓటడగను
- బాబు, వైఎస్, కేసీఆర్ పథకాల్ని కొనసాగిస్తూ
- గత ప్రభుత్వాల కన్నా రెట్టింపు సంక్షేమం
- కులగణనలో తేడాలుంటే చెప్పండి, దిద్దుతాం
- రాహుల్ ప్రధానైతే బహుజనులు బాగు
- పండుగ సాయన్న జయంతి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య ప్రతినిధి):**

గంగపుత్రులను ఒప్పించి ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతామన్నారు. రవీంద్ర భారతిలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కులగణన లెక్కలు లేనందునే ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు ఇప్పటి వరకు మార్చలేక పోయారని తెలిపారు. ఈ అంశంపై వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామన్నారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో అధ్యయనం చేయిస్తానని ప్రకటించారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించే విషయాన్ని ప్రజలు చూసుకోవాలని, అన్ని వర్గాల సంక్షేమాన్ని తాను మిగతా 2లో..



## డిసెంబరులో రాష్ట్రానికి ప్రధాని!

- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, వరంగల్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన
- వరంగల్-కరీంనగర్ హైవే జాతికి అంకితం
- వచ్చే నెలలో రానున్న కేంద్ర మంత్రి అమిత్‌షా

**హైదరాబాద్, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య ప్రతినిధి):**

ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబరు రెండో వారంలో రాష్ట్ర పర్యటనకు రానున్నారు. వరంగల్ విమానాశ్రయంతోపాటు సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీకి ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మొదటి దశలో సుమారు రూ.550 కోట్ల అంచనాతో గిరిజన యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అలాగే, రూ.700కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రధాని ప్రారంభించనున్నారు. రూ. 2,250 కోట్లతో నిర్మించిన వరంగల్-కరీంనగర్ (ఎన్‌హెచ్563) జాతీయ మిగతా 2లో..



## సీఎం చంద్రబాబుతో

# పవన్ భేటీ

- వైసీపీ 'స్థానిక' అరాచకాలు, కోర్టు వివాదాలపై చర్చ
- సీట్ల సర్దుబాటు రాజీనామా వార్తపైనా.. అరగంటపాటు ఉభయుల సమావేశం

**అమరావతి, (వార్త వేదిక సూర్య):**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నేతల అరాచకాలు, సుప్రీంకోర్టు తీర్పు, మున్సిపల్ అభ్యర్థుల తుది జాబితా తాత్కాలిక నిలుపుదల తదితర అంశాలపై చర్చించారు. గురువారం ఉదయం ఉండవల్లిలోని సీఎం నివాసానికి వచ్చిన పవన్ అరగంట ఆయనతో భేటీ అయ్యారు. స్థానిక ఎన్నికల్లో కొన్ని చోట్ల కూటమి పార్టీల నడుమ సీట్ల సర్దుబాటు, సీట్ల రిజర్వేషన్లపై స్వల్ప విభేదాలు తలెత్తాయి. వాటిపై తమకు సమాచారం ఇవ్వలేదని జనసేన నేతలు సీఎం వద్దే అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సీఎం, డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఎన్నికల అంశాలతోపాటు డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపైనా ఇద్దరూ చర్చించినట్లు సమాచారం. వాస్తవానికి స్థానిక ఎన్నికలపై సుప్రీంకోర్టు తీర్పు, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నిర్ణయంపై కూటమి పార్టీల అగ్రనేతలు బుధవారం రాత్రే సంయుక్త ప్రకటన విడుదల చేశారు.





## కొడంగల్‌లో

# దసరా సమ్మేళనం

- నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు
- మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనుల పరిశీలన
- హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులపై ఏరియల్ సర్వే
- సీఎం రాకతో భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- ముఖ్యమంత్రికి పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రేవంత్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య):**

దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ప్రజలను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏటా దసరా పండుగ తర్వాతి రోజు ఆయన తన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలవడం ఆనవాయితీగా వస్తోంది. మిగతా 2లో..



## ఐదు జిల్లాల్లో కరువుకు సీఎం రేవంత్‌రెడ్డే కారణం

2 లో..

- కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు
- బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు

## వైసీపీలోకి

# గుండ లక్ష్మీదేవి

- జగన్ సమక్షంలో పార్టీలో చేరిన శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే
- నలబై ఏళ్ల తెదేపా రాజకీయ అనుబంధానికి ముగింపు
- ముఖ్య అనుచరులతో కలిసి వైకాపాలో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన వైఎస్ జగన్

**తాడేపల్లి, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య):**

శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైకాపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఆమె తన ముఖ్య అనుచరులతో కలిసి పార్టీలోకి వచ్చారు. ఈ సందర్భంగా జగన్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గుండ లక్ష్మీదేవి చేరికతో శ్రీకాకుళం జిల్లాలో రాజకీయంగా ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీతో అనుబంధం కలిగిన కుటుంబం నుంచి ఆమె వైకాపాలో చేరడం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమానికి పార్టీకి మిగతా 2లో..





## మాదకద్రవ్యాల రహిత

# భారత్ లక్ష్యం

- అలయ్ బలయ్ వేదికపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపు
- రాజకీయాలకు అతీతంగా సామాజిక సామరస్యం
- యువతను మత్తు పదార్థాల బారి నుంచి కాపాడాలి
- 2029 నాటికి మాదకద్రవ్యాల రహిత దేశమే లక్ష్యం

2 లో..

## దసరాకు

# మద్యం కిక్కు



- 19 రోజుల్లో రూ.2,054 కోట్ల విక్రయాలు
- ఒక్కరోజే రూ.303 కోట్ల విలువైన మద్యం అమ్మకం
- 18.38 లక్షల కేసుల మద్యం.. 30.37 లక్షల కేసుల బీరు విక్రయం
- గతేడాదితో పోలిస్తే పెరిగిన అమ్మకాలు

**హైదరాబాద్, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణలో దసరా పండుగ వేళ మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. పండుగకు ముందు వరుసగా వచ్చిన సెలవులు, వేడుకల నేపథ్యంలో మద్యం అమ్మకాలు కొత్త రికార్డు స్థాయికి చేరినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దసరాకు ముందు నాలుగు పని దినాల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.755.14 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు సమాచారం. గతేడాది ఇదే పండుగ సమయంతో పోలిస్తే ఈసారి రూ.57.91 కోట్ల మేర అమ్మకాలు పెరిగాయి. పండుగ వేళ మద్యం వినియోగం పెరగడం విక్రయాల గణాంకాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అక్టోబర్ 1 నుంచి 19వ తేదీ వరకు తెలంగాణలో మొత్తం రూ.2,054.51 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. అక్టోబర్ 19న ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడవడం గమనార్హం. పండుగకు ముందు రోజుల్లో మద్యం దుకాణాల వద్ద కొనుగోలుదారుల రద్దీ పెరగడంతో విక్రయాలు గణనీయంగా నమోదయ్యాయి. సాధారణ రోజులతో పోలిస్తే పండుగ సమయాల్లో మద్యం కొనుగోళ్లు పెరుగుతుండటంతో వ్యాపారం కూడా ఊపందుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే అమ్మకాలు పెరగడం రాష్ట్రంలో మద్యం వినియోగ ధోరణిపై మరోసారి చర్చకు దారితీస్తోంది. ఈ 19 రోజుల వ్యవధిలో 18.38 లక్షల కేసుల మద్యం, 30.37 లక్షల కేసుల బీరు విక్రయాలు జరిగినట్లు సమాచారం. మద్యం కంటే బీరు కేసుల విక్రయాలు అధికంగా నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంతో పోల్చినప్పుడు రెండు విభాగాల్లోనూ అమ్మకాలు పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పండుగ వేడుకలు, కుటుంబ సమావేశాలు, స్నేహితుల కలయికలు వంటి సందర్భాల్లో మద్యం కొనుగోళ్లు పెరగడం ఇందుకు ఒక కారణంగా భావిస్తున్నారు. అయితే పెరిగిన విక్రయాల వెనుక ఉన్న కారణాలను నిర్ధారించేందుకు మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంచిక: 2 సంచిక: 154
శుక్రవారం 23 అక్టోబర్, 2026

## వాటర్ బాటిల్ కోసం హత్య

విజయవాడ, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య):

కేవలం రూ.20 విలువైన మంచినీటి సీసా విషయంలో తలెత్తిన వివాదం ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొంది. విజయవాడలోని పటమట ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులోని ఓ అల్పాహార కేంద్రంలో పనిచేస్తున్న సాయికుమార్ (33) ఈ నెల 18న విజయవాడకు వెళ్లాడు. అక్కడ ఓ మద్యం దుకాణం సమీపంలోని తాంబూలం దుకాణంలో ఉన్న శీతలీకరణ పెట్టె నుంచి రూ.20 విలువైన మంచినీటి సీసాను తీసుకునేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఈ విషయాన్ని గమనించిన పాల సరఫరా వాహనం డ్రైవర్ సాయికుమార్‌ను పట్టుకుని, ఆ దుకాణంలో పనిచేస్తున్న రవిశంకర్‌కు అప్పగించాడు. చిన్న విషయంగా పరిష్కరించాల్సిన ఈ వ్యవహారం క్రమంగా తీవ్ర ఘర్షణకు దారితీసి చివరకు హత్యకు కారణమైంది. రవిశంకర్‌తోపాటు మద్యం దుకాణంలో పనిచేసే అయ్యప్పశంకర్ సాయికుమార్‌పై దాడికి దిగినట్లు తెలిసింది. అనంతరం వారిద్దరూ అతడిని దుకాణం వెనుక ఉన్న సందులోకి తీసుకెళ్లారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న పోతంశెట్టి నవీన్, సాయిప్రణీత్ కూడా వారితో కలిశారు. నలుగురూ కలిసి సాయికుమార్‌ను విచక్షణారహితంగా కొట్టినట్లు సమాచారం. జరిగిన తప్పును వివరించి, అవసరమైతే సంబంధిత అధికారులకు అప్పగించాల్సిన సందర్భంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడికి పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒక చిన్న వివాదాన్ని మాటలతో పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ, దాడికి పాల్పడటంతో పరిస్థితి విషాదకరంగా మారింది. తనకు భార్య, పిల్లలు ఉన్నారని, దయచేసి వదిలేయాలని సాయికుమార్ నిందితుల కాళ్లావేళ్లా పడి వేడుకున్నప్పటికీ వారు కనికరించలేదని కథనాలు వెల్లడిస్తున్నాయి. అతడిని విద్యుత్తు స్తంభానికి కట్టేసి, కర్రలతో తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. సుమారు రెండు గంటలపాటు దాడి కొనసాగడంతో సాయికుమార్ ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. కుటుంబాన్ని పోషించాల్సిన వ్యక్తి ఇలా దారుణంగా మృతి చెందడం అతడి కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. క్షణికావేశం, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ధోరణి ఎంతటి దారుణ పరిణామాలకు దారితీస్తాయో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. అయితే దాడికి సంబంధించిన పూర్తి వివరాలు, నిందితుల పాత్ర, మరణానికి దారితీసిన పరిస్థితులు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు పరిసర ప్రాంతాల్లోని నిఘా కెమెరాల దృశ్యాలను పరిశీలించి, నిందితులను గుర్తించినట్లు తెలిసింది. సీసీ కెమెరాల ఆధారంగా కేసు నమోదు చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి. దాడిలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉంది, ఘటనకు ముందు ఏం జరిగింది, దాడి సమయంలో మరెవరైనా అక్కడ ఉన్నారా అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టాల్సి ఉంది. నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించడం, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయడం దర్యాప్తులో కీలకంగా మారనున్నాయి. అధికారిక పోలీసు ప్రకటనలో వెల్లడయ్యే వివరాల ఆధారంగా కేసు పురోగతిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మృతుడు సాయికుమార్ నల్గొండకు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది. కేవలం రూ.20 విలువైన వస్తువు విషయంలో జరిగిన ఘటన ఒక కుటుంబానికి తీరని నష్టాన్ని మిగిల్చింది. నేరానికి పాల్పడినట్లు అనుమానిస్తున్న వ్యక్తులను చట్టానికి అప్పగించాల్సింది పోయి దాడులకు దిగడం సమాజంలో పెరుగుతున్న అసహన ధోరణికి నిదర్శనంగా నిలుస్తోంది. ఏదైనా తప్పు జరిగినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వడం, చట్టబద్ధమైన మార్గంలో వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న వివాదాలు హింసకు దారితీయకుండా సంయమనం పాటించడం తోపాటు బాధ్యులకు చట్టప్రకారం శిక్ష పడేలా న్యాయ ప్రక్రియ కొనసాగడం అవసరం.

## డిసెంబరులో రాష్ట్రానికి ప్రధాని..!

(మొదటి పేజీ తరువాయి)

రహదారిని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం, వరంగల్‌లో పార్టీ కార్యకర్తలతో నిర్వహించే బహిరంగసభకు ప్రధాని హాజరవుతారని బీజేపీ వర్గాలు తెలిపాయి. అయితే, ప్రధాని పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. ప్రధాని పర్యటన సందర్భంగా మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసే అవకాశం ఉందని బీజేపీ ముఖ్యనేత ఒకరు వెల్లడించారు. కాగా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వచ్చే నెలలో రాష్ట్రానికి రానున్నారు. కరీంనగర్‌లో ప్రతిమ మెడికల్ కాలేజీ సిల్వర్ జుబ్లీ ఉత్సవాలకు ఆయన హాజరు కానున్నారు. అనంతరం హైదరాబాద్‌లో పార్టీ కార్యకర్తలతో అమిత్‌షా సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది

# ముదిరాజ్‌లు బీసీ-ఏలోకి!

(మొదటి పేజీ తరువాయి)




చూసుకుంటానని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు ఉన్న ఊర్లోనే తాను వచ్చే ఎన్నికల్లో ఓటు అడుగుతానని ప్రకటించారు. ఇల్లులేని పేదల కోసమే తమ సర్కారు 8 లక్షల ఇళ్లనుకట్టిస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాల కన్నా రెట్టింపు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం ప్రస్తావించారు. ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే తాము సన్నబియ్యం ఇస్తున్నామని, అదీ ఏకంగా 3.48 కోట్ల మందికి అందిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్, చంద్రబాబు, వై.ఎస్., కేసీఆర్‌లు ప్రవేశపెట్టిన మంచి పథకాలను ఎటువంటి వివక్ష లేకుండా అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు ఉచిత బస్సు, రైతు పెట్టుబడి అమలు చేస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని, బీసీ కుల గణన చేపట్టామని తెలిపారు. ఏ కులం వారైనా సరే తమ లెక్క తప్పుగా ఉందని భావిస్తే గణాంకాల్లోకి రానివారి వివరాలు తీసుకువచ్చి ఇవ్వాలని కోరారు. కులగణన లెక్కల్లో తేడాలుంటే వివరాలు ఇవ్వాలని, వాటిని రానున్న కేబినెట్ భేటీలో చర్చించి సరిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని చెప్పారు. ఆ వివరాలను పరిశీలించి జాబితాలో కలుపుతామని, దీనిపై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని, వారు ఎంతో విశ్వసనీయమైన వారని వ్యాఖ్యానించారు. 1999లో తాను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ పడినపుడు ముదిరాజులే అండగా నిలిచారని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని చెప్పారు. తాను పీసీసీ అధ్యక్షుడిని కాగానే శ్రీహరి ముదిరాజ్‌ను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించానని, ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో పాటు, మంత్రి పదవి కూడా కల్పించామని, ముదిరాజ్ బిడ్డ నీలం మధుకు సైతం ఎంపీ టికెట్ ఇచ్చామని ప్రస్తావించారు. ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు. సన్న వడ్లు పండించాలన రైతులకు చెబితే కొందరు అవహేళన చేశారని, ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రస్తుతం మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు అమాంతంగా పెరిగిపోయాయని, ఇది రైతులకు ప్రయోజనం కలిగించే అంశమని చెప్పారు. బహుజనుల జీవితాలు బాగుపడాలంటే రాహుల్‌గాంధీ ప్రధాని కావాలన్నారు. రాహుల్‌కు అండగా నిలవాలని ముదిరాజ్‌లను కోరారు. సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. భూస్వాములు తన భూమిని ఆక్రమించుకునప్పుడు పండుగ సాయన్న ఎదురు తిరిగారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. పండుగ సాయన్నను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహారాణి పెద్ద ఎత్తున నిధులు చెల్లించి సాయన్నను విడిపించారని తెలిపారు. ట్యాంక్ బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ఆవిష్కరిస్తామన్నారు.

# కొడంగల్‌లో దసరా సమ్మేళనం



(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన సీఎం రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2:15 గంటలకు కొడంగల్‌కు చేరుకున్నారు. పట్టణంలో తాండూరురోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు దీపక్ తివారీ, ప్రియాంక, ఎస్పీ స్నేహ్ మెహ్రా, వివిధ శాఖలఅధికారులు, కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం నేరుగా కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శాస్త్రోక్తంగా నాణ్యతాయుతంగా పనులు చేపట్టాలన్నారు. అధికారులకు, నిర్మాణదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొడంగల్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన దసరా సమ్మేళన కార్యక్రమంలో తనను కలిసేందుకు వచ్చిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. సుమారు రెండు గంటలపాటు ఈ కార్యక్రమం కొనసాగింది. సీఎంను కలిసేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కాగా, కొడంగల్ పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి వస్తూ మార్గమధ్యంలో హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనులను ఏరియల్ సర్వే ద్వారా ముఖ్యమంత్రి పరిశీలించారు. వివిధ విద్యాసంస్థల నిర్మాణం పనుల పురోగతి గురించి అధికారులను ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించినగడువులోగా పూర్తి చేసేలా పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.

## మాదకద్రవ్యాల రహిత భారత్ లక్ష్యం

హైదరాబాద్, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య):

సమాజంలో సామరస్యం, సాంస్కృతిక ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో అలయ్ బలయ్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రదర్శన మైదానంలో గురువారం నిర్వహించిన 'దత్తన్న అలయ్ బలయ్' కార్యక్రమానికి ఆయన తన సతీమణి జానకి శుక్లాతో కలిసి హాజరయ్యారు. పంజాబ్ గవర్నర్ గులాబ్‌చంద్ కటారియా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'మత్తు పదార్థాల రహిత భారత్ -- అభివృద్ధి చెందిన భారత్' అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి వివిధ వర్గాల ప్రజలు ఒకే వేదికపై కలవడం, పరస్పరం ఆత్మీయతను పంచుకోవడం అలయ్ బలయ్ ప్రత్యేకత అని గవర్నర్ పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమం వివిధ సామాజిక వర్గాలు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పరస్పరం కలుసుకునే వేదికగా గుర్తింపు పొందింది. భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ సమాజ శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తుందని గవర్నర్ వివరించారు. వ్యక్తుల మధ్య గౌరవం, సామాజిక ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ ప్రజాస్వామ్య సమాజానికి అవసరమని పేర్కొన్నారు. విభేదాలను పక్కనపెట్టి ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడం ద్వారా సామాజిక సమస్యలను సమష్టిగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చే లక్ష్య సాధనకు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. 2029 నాటికి మాదకద్రవ్యాల రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కుటుంబాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలపై, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యసనాల బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు, యువతకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత దేశ భవిష్యత్తుకు కీలకమైన శక్తి అని, వారి సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించుకునే వాతావరణాన్ని సమాజం కల్పించాలని గవర్నర్ పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం యువత విద్య, ఉపాధి, కుటుంబ జీవితం, సామాజిక సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని వివరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మాదకద్రవ్యాల అక్రమ సరఫరాను అరికట్టేందుకు సంబంధిత విభాగాలు సమర్థంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం కూడా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని తెలిపారు. నాంపల్లి ప్రదర్శన మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక సామరస్యం, సాంస్కృతిక ఐక్యత, మాదకద్రవ్యాల నియంత్రణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడంపై దృష్టి సారించింది. రాజకీయ భేదాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలు ఒకే లక్ష్యంతో పనిచేయాలని గవర్నర్ ఇచ్చిన పిలుపు కార్యక్రమానికి ప్రధాన సందేశంగా నిలిచింది. 2029 నాటికి మాదకద్రవ్యాల రహిత భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే కేవలం ప్రభుత్వ చర్యలే కాకుండా కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజాల భాగస్వామ్యం కూడా అవసరం. యువతను వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన, ముందస్తు నివారణ, అవసరమైన సహాయం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తూ ఆరోగ్యకరమైన యువతతో అభివృద్ధి చెందిన దేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

## కొమురం భీమ్, పండుగ సాయన్నకు రంగనాథ్ ఘన నివాళి

హైదరాబాద్, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):

ఆదివాసీల హక్కుల సాధన కోసం పోరాడిన కొమురం భీమ్, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నిలబడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను హైడ్రా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో అణచివేతకు గురైన ప్రజల హక్కుల కోసం వారు చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. వారి త్యాగాలు, ధైర్యసాహసాలు, ప్రజల పట్ల అంకితభావం నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడిగా గుర్తింపు పొందారు. జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో నీరు, అడవి, భూమిపై ఆదివాసీలకు హక్కులు ఉండాలనే లక్ష్యంతో ఉద్యమించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవన హక్కులు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం పోరాడారు. ఆయన ఉద్యమం ఆదివాసీల హక్కుల చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. అన్యాయాన్ని ఎదిరించి, తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పండుగ సాయన్న కూడా అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నిలబడిన ప్రజా వీరుడిగా ప్రజల స్మృతిలో నిలిచారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తిగా ఆయనను స్మరించుకుంటారు. సమాజంలో సమానత్వం నెలకొనాలంటే ప్రతి ఒక్కరికీ గౌరవం, న్యాయం, అవకాశాలు లభించాల్సిన అవసరం ఉందనే భావన ఆయన పోరాటంలో ప్రతిబింబిస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ అన్యాయంపై పోరాటం, సమానత్వం కోసం తపన, పేదలు మరియు అణగారిన ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొమురం భీమ్, పండుగ సాయన్న చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం నిలబడిన వారి ధైర్యం, పోరాట పటిమ, అంకితభావం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇటువంటి మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు.

హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ఈ జయంతి కార్య క్రమం ద్వారా ఇద్దరు పోరాట యోధుల సేవలను మరోసారి స్మరించుకున్నారు. చరిత్రలో వారు సాగించిన పోరాటాలను గుర్తుచేసుకోవడం ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యం, హక్కుల పట్ల అవగా హన పెరుగుతాయని అధికారులు అభిప్రాయప డ్డారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ వంటి విలువలను భావితరాలకు అందించడంలో ఇటువంటి స్మరణ కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## వైసీపీలోకి గుండ లక్ష్మీదేవి

(మొదటి పేజీ తరువాయి)

చెందిన పలువురు నాయకులు హాజరై కొత్తగా చేరిన నేతలకు స్వాగతం పలికారు. గుండ లక్ష్మీదేవి కుటుంబానికి తెలు గుదేశం పార్టీతో దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ అను బంధం ఉంది. ఆమె భర్త, దివంగత మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవ డంతోపాటు రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. శ్రీకాకుళం రాజకీయాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. కుటుంబ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ గుండ లక్ష్మీదేవి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున శ్రీకాకుళం శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఇంతకాలం తెదేపాతో అనుబంధం కొనసాగించిన ఆమె ఇప్పు డు వైకాపాలో చేరడం జిల్లాలోని రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న అంశంపై చర్చ జర ుగుతోంది. గుండ లక్ష్మీదేవితోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముద్దాడ ప్రవీణ్, జల్లు రాజీవ్, సిమ్మ నర్సింగరావు, పల్లి శ్రీనివాసరావు, కునుకు గోవింద్, గాదు సాయికుమార్, గేదెల రాంకుమార్, యాగాటి ప్రసాద్, చిన్నాల ముత్తయి నాయుడు, చెట్టు గోవింద్, గురువు శ్రీనివాస్, రౌతు నాగేశ్వరరావు తదిత రులు పార్టీ కండువాలు కప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆమెకు మద్దతుగా ఉన్న నాయకులు ఒకేసారి పార్టీ మా రడం శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానికంగా తమకు ఉన్న పరిచయాలు, అనుచరగణంతో కొత్త పార్టీలో రాజకీయ కార్యకలాపాలు కొనసాగించేం దుకు వారు సిద్ధమవుతున్నట్లు ఈ చేరికలు సూచిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులను వారు అభినందించారు. పార్టీ బలోపేతం, జిల్లాలో రాజకీయ కార్యకలాపాల విస్తరణకు ఈ చేరికలు ఉపయోగపడతాయని వైకాపా వర్గాలు భావి స్తున్నాయి. మరోవైపు, గుండ లక్ష్మీదేవి కుటుంబానికి తెలుగు దేశం పార్టీతో ఉన్న దీర్ఘకాలిక అనుబంధం నేపథ్యంలో ఆమె నిర్ణయం రాజకీయంగా చర్చకు దారితీసింది. అయితే పార్టీ మార్పునకు దారితీసిన కారణాలపై ఆమె నుంచి ప్రత్యేకంగా వెల్లడైన వివరాలు అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో ఆమె రాజకీయ నిర్ణయం వెనుక ఉన్న అంశాలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లాలో రాబోయే రోజుల్లో రాజ కీయ పరిణామాలు ఎలా మారుతాయన్నది ఆసక్తికరంగా మా రింది. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఆమె అనుచరులు వైకాపాలో చేరడంతో ఆ పార్టీకి స్థానికంగా రాజకీయ బలం పెరుగుతుందా అనే అంశంపై చర్చ సాగుతోంది. అయితే చేరికల సంఖ్య ఒక్కటే రాజకీయ ప్రభావాన్ని నిర్ణయించదు. ప్రజల్లో నాయకులకు ఉన్న ఆదరణ, స్థానిక సమస్యలపై వారి స్పందన, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలు కూడా కీలకంగా ఉంటాయి. గుండ లక్ష్మీదేవి కొత్త పార్టీలో ఎలాంటి బాధ్యతలు చేపడతారు, శ్రీకాకుళం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారు అనే అంశాలపై తదుపరి ప రిణామాలు స్పష్టతనివ్వనున్నాయి. మొత్తంగా, నాలుగు దశా బ్దాల తెదేపా అనుబంధం తర్వాత ఆమె వైకాపాలో చేరడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తాజా పరిణామంగా నిలిచింది.

## దసరాకు మద్యం కిక్కు

(మొదటి పేజీ తరువాయి)

వినియోగ ధోరణులు, ప్రాంతాలవారీ గణాంకాలను పరిశీలించాల్సి ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,620 మద్యం దుకాణాలు, దాదాపు 1,200 బార్లు, రెస్టారెంట్ల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పండుగ వేళ కొనుగోళ్లు పెరిగినట్లు తెలుస్తోంది. పల్లెల్లో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టు దుకాణాల ద్వారా కూడా మద్యం విక్రయాలు సాగుతున్నాయనే అంశం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి విక్రయాలపై సంబంధిత అధికారులు నిఘా ఉంచడం, నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకుండా చర్యలు తీసుకోవడం అవసరం. ముఖ్యంగా అనధికారిక విక్రయాల వల్ల ప్రజారోగ్యం, శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేపట్టాలి. దసరా వేళ మద్యం అమ్మకాలు పెరగడం ప్రభుత్వానికి ఆదాయ పరంగా ప్ర యోజనం కలిగించినప్పటికీ, అధిక మద్యపానం వల్ల కుటుం బాలు, వ్యక్తుల ఆరోగ్యంపై పడే ప్రభావాలను విస్మరించలేం. మద్యం వినియోగం పెరిగే సందర్భాల్లో రహదారి ప్రమా దాలు, కుటుంబ కలహాలు, ప్రజా శాంతికి భంగం కలిగే ఘ టనలను నివారించేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు అప్ర మత్తంగా ఉండాలి. మద్యం సేవించి వాహనాలు నడపకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు, చట్టవిరుద్ధ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. పండుగ వేడుకలు ఆనందంగా సాగాలంటే ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహ రించడం, మద్యం వినియోగంపై నియంత్రణ పాటించడం ముఖ్యమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఐదు జిల్లాల్లో కరువుకు రేవంత్‌రెడ్డే కారణం

గజ్వేల్, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో కరువుకు సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థతనే కారణమని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూర్గుపల్లిలో నీళ్లు, కరెంట్ లేక ఎండిపోయిన వరి పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరంగల్ జిల్లాలకు ప్రాణాధార అయిన గోదావరి నుంచి దేవాదుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు 24గంటల పాటు మోటార్లను ప్రభుత్వం ఎందుకు నడపడం లేదని ప్రశ్నించారు. శ్రీశైలంలో నీళ్లున్నా అక్కడా 9గంటలే మోటార్లను నడిపిస్తున్నారని విమర్శించారు. మూడేళ్లుగా కాళేశ్వరం 2వ టీఎంసీ పనులను ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అక్కడ పనులు పూర్తి చేస్తే మల్లన్నసాగర్ నిండుకుండలా ఉండేదని, అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని విమర్శించారు. కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ. 12వేలు అందించాలని, మరో 20రోజుల పాటు పంటలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, సాగునీటిని అందించి పంటలు ఎండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# యాదాద్రి భువనగిరి

# ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**బొమ్మలరామారం, అక్టోబర్ 22, ( వార్తా వేదిక సూర్య):**



వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మండలం సోలిపేట గ్రామంలోని విజయలక్ష్మి అనే రైతు క్షేత్రంలో విబీ రాంజీ పథకం ద్వారా 1.5 ఎకరాల్లో 1500 మునగ సాగు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యాన శాఖ నుండి మూడు ఎకరాలకు రాయితీ పై డ్రిప్పు పరికరాలు మరియు మునగ మొక్కలు సి ఓ ఈ జీడిమెట్ల ఉద్యాన శాఖ నుండి అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మునగ సాగు విధానం, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యతకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి భూగర్భ జలమట్టాలు తక్కువగా ఉన్నందున భవిష్యత్తులో నీటి కొరత అయ్యే పరిస్థితులను ముందుగానే దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటి లభ్యత తగ్గిన సందర్భాల్లో పంటలకు తగినంత నీరు అందక దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.మునగ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా నీటి కొరత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్ గారు పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని రైతులు పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం సోలిపేట మరియు రాముని తండ ప్రైమరీ స్కూళ్లు, కేజీబీవీ పాఠశాలను సందర్శించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,డీఈవో భిక్షపతి , జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె.హేమలత , జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి , తహసిల్దార్ రాధ , ఎంపీడీవో డి.శ్యామల, సోలిపేట గ్రామ సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి, అధికారులు శ్రీలక్ష్మి, కవిత, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఎఫ్ ఎ చారి, మొరింగా మిషన్ సిబ్బంది, దీశాలి ఎఫ్ పి ఓ సభ్యులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):**



గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న సమాజంలోని పేదలు, బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి, సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నీనో ప్రభావం నేపథ్యంలో రెండవ పంట వేసుకోవద్దు

### ప్రత్యేక గ్రామసభలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.



**యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య)**

గురువారం యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామంలో ప్రారంభించిన ఎల్.నీ.నో ప్రత్యేక గ్రామ సభ జరుగుతుండగా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశాలను అనగా రెండవ పంట వేసుకోవద్దని, బిబిజి రాంజీ పథకంలో భాగంగా ప్రతి వెజ్ సీకర్ కి 125 పని దినాలు కల్పించబడుచున్నదని, కల్పించబడిన 175 పనుల నుండి మహబూబ్ పేట గ్రామానికి సంబంధించిన పనులు ఎంచుకొని అత్యధికంగా వేజ్ పనులు చేసినట్లయితే దానికి అనుగుణంగా 40% మెటీరియల్ కాంపోనెంట్ పనులు మన గ్రామంలో చేసుకోవచ్చని ప్రజలకు వివరించారు. ఇట్టి కార్యక్రమానికి సునీల్ కుమార్ మండల ప్రత్యేక అధికారి, నవీన్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గణేష్ నాయక్, మండల తాసిల్దార్, శ్రీనివాసరెడ్డి, మండల పంచాయత్ అధికారి ( ఇన్చార్జ్), జె ప్రజ్ఞ, ఏఈ మిషన్ భగీరథ, జయ ఏఈఈ ఇరిగేషన్, నరసయ్య ఏపీఓ, వెంకటేశ్వర్లు ఏపీఎం , పంచాయతీ కార్యదర్శి ,రమేష్ మరియు గ్రామ సర్పంచ్ రమేష్ మరియు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రజలు హాజరైనారు.

## ఎల్ నినో ప్రభావం పై గోపరాజుపల్లి లో గ్రామసభ

**వలిగొండ: అక్టోబర్ 22 ( వార్తావేదిక సూర్య )**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కునేందుకు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. రానున్న రోజుల్లో వర్షభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో తీసుకోవలసిన ముందస్తు చర్యల పై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించడం వ్యవసాయ రంగానికి అవసరమైన నీటి ని పొదుపుగా వినియోగించుకోవడం, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టాలని తహసిల్దార్ దశరథ అన్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచే తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, మండల అధికారులు,గ్రామ సర్పంచ్ సలిగంజి పృధ్వి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత, వార్డ్ మెంబర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 25న విశ్వకర్మ పొలిటికల్ సమ్మిట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 22 వార్తావేదిక సూర్య**

విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ ఆధ్వర్యంలో మరో కీలక రౌండ్ టేబుల్ సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 25న మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు విశ్వకర్మ పొలిటికల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు జేసేసీ కన్వీనర్, పారిశ్రామికవేత్త, సీనియర్ జర్నలిస్ట్ దేవరకొండ కాళిదాస్, కో-కన్వీనర్ అద్లూరి రవీంద్రాచారిలు తెలిపారు. తెలంగాణలో విశ్వకర్మల జనాభా 10 నుండి 12 లక్షల మధ్య ఉందని, కేవలం 2 శాతం ఓట్ల తేడాతో ప్రభుత్వాలు ఏర్పడుతున్న తరుణంలో... 4 నుంచి 5 శాతం ఓటు బ్యాంకుతో ఎన్నికలను నిర్దేశించే స్థాయిలో విశ్వకర్మలు ఉన్నారని జేఏసీ నాయకులు తెలిపారు. అయిదు వృత్తులతోపాటుగా, అన్ని రంగాలలో నూ విశ్వకర్మలు తమ సత్తా చాటుతున్నారని గుర్తుచేశారు. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్‌లో జరిగే పొలిటికల్ సమ్మిట్‌కు అన్ని పార్టీలలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎన్నికలలో పోటీ చేసిన, ఎన్నికలకు సన్నద్ధమవుతున్న, ఆశావహ విశ్వకర్మలు భారీగా తరలివస్తున్నారని వెల్లడించారు. ఈ సదస్సుకు విశ్వకర్మ సమాజంలోని రాజకీయ జిజ్ఞాస కలిగిన వారంతా హాజరుకావచ్చని వివరించారు. విశ్వకర్మలను రాజకీయాలకు సన్నద్ధం చేయడం, కొత్త తరాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సమ్మిట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మెట్రో కార్యాలయంలో సమ్మిట్ వాల్ పోస్టర్‌ను జేఏసీ ప్రతినిధులు ఆవి ష్కరించారు. రిటైర్డ్ ఇంజనీర్ మల్ల య్య, సీనియర్ జర్నలిస్టులు బైరోజు వీరశేఖరాచారి, బి.రాజమౌళిచారి పాల్గొన్నారు.

## సాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి గురువారం అన్నదానం



**వలిగొండ, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య )**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సాయిబాబా ఆశీస్సులతో భక్తులకు, అవసరమైన వారికి అన్నదానం చేస్తూ సేవా కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. సాయిబాబా ట్రస్టు అధ్యక్షుడు గౌరిశెట్టి అశోక్, కార్యదర్శి పంజాల రమేష్, కోశాధికారి చీకటి మల్ల వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నువ్వుల శ్రీనివాస్‌తో పాటు పలువురు దాతల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అన్నదాన సేవలో భాగస్వాములవుతున్నారు. అన్నదానం మహాదానమనే భావనతో ప్రతి గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్నారు. భక్తి, మానవత్వం, సేవా స్ఫూర్తితో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో దాతృత్వ భావన పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక విలువలకు ప్రాధాన్యతనిస్తున్నారు. సాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమానికి దాతలు తమ సహకారాన్ని అందిస్తూ, అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు తోడ్పడుతున్నారు.

## స్వర్ణగిరిలో ఘనంగా పవిత్రోత్సవాలు

### అక్టోబర్ 22 నుంచి 26 వరకు ఐదు రోజులపాటు వైభవంగా వేడుకలు

**భువనగిరి టౌన్ అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య)**



యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రసిద్ధ స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అక్టోబర్ 22 నుంచి 26వ తేదీ వరకు ఐదు రోజులపాటు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరగనున్నాయి. ఈ పవిత్రోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేద పారాయణం, హోమాలు, వివిధ వాహన సేవలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా సూర్యప్రభ వాహనం, పెద్ద శేష వాహనం, గజ వాహనం, హనుమంత వాహనం, కల్పవృక్ష వాహనం, చంద్రప్రభ వాహనం, చిన్న శేష వాహనం, సర్వభూపాల వాహనం, గరుడ వాహన సేవలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచనున్నాయి. అక్టోబర్ 22న ఉత్సవారంభం, స్నపనం, సూర్యప్రభ, పెద్ద శేష వాహన సేవలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 23న వేద పారాయణం, గజ వాహన సేవ, అంకురార్పణ, పవిత్రాధివాసం, హనుమంత వాహన సేవ నిర్వహిస్తారు. 24న పవిత్రాధివాస హోమం, వసంతోత్సవం, కల్పవృక్ష, చంద్రప్రభ వాహన సేవలు జరగనున్నాయి. 25న సహస్ర తులసి నామార్చన, చిన్న శేష, సర్వభూపాల వాహన సేవలు నిర్వహిస్తారు. చివరి రోజైన అక్టోబర్ 26న అష్టోత్తర శత కలశాభిషేకం, మహాపూర్ణాహుతి, పవిత్రావరోహణం, గోదోహనం, గరుడ వాహన సేవతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా స్వామి వారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని భక్తులు కోరుకుంటున్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా ఆలయ పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు.

## దుర్గ మాత నిమజ్జన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 22 వార్త వేదిక సూర్య**

భువనగిరి మండలం చీమల కొండర్ గ్రామం లో చందుపట్ల పి ఏ సి ఎస్ చైర్మన్ సతీష్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గ మాత నిమజ్జనోత్సవం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సతీష్ పవన ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామ గ్రామాన దసరా పండగ సందర్భంగా దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు ముఖ్యంగా యువత నిష్ట నియమాలతో పూజలు నిర్వహించి అమ్మవారిని నిమజ్జనం చేయడం అభినందనీయమని ఆదర్శనీయమని పేర్కొన్నారు. దుర్గామాత ప్రజలందరినీ దీవించి చల్లగా చూస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కొండల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివ, నంద్, జంగయ్య మహేందర్, ఇల్యాస్, బింగి బిక్షపతి, వెంకటేష్, బోల్లేపల్లి అశోక్ తదితరులు పాల్గున్నారు08

## ఎల్‌నినో ప్రభావంతో రెండో పంట సాగు వద్దు

- **నీటి లభ్యతను బట్టి వ్యవసాయ ప్రణాళికలు..**
- **ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి**

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):**

ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచు కొని వ్యవసాయ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు సూచించారు. గురువారం యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేటలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రెండో పంట సాగు చేయవద్దని సూచించారు. బీబీజీ రాంజీ పథకం కింద ప్రతి వేజ్ సీకర్‌కు 125 పని దినాలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు. పథకంలో గుర్తించిన 175 పనుల్లో గ్రామానికి అవసరమైన పనులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉపాధి పనులను అధికంగా చేపట్టిన మేరకు నిబంధనల ప్రకారం 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ పనులు నిర్వహించుకోవచ్చని వివరించారు. గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్‌కుమార్, ఎంపీడీవో నవీన్‌కుమార్, తహసీల్దార్ గణేష్ నాయక్, మండల పంచాయతీ అధికారి ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ జె. ప్రజ్ఞ, ఇరిగేషన్ ఏఈఈ జయ, ఏపీఓ నరసయ్య, ఏపీఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ సర్పంచ్ రమేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- వేధింపులకు భయపడొద్దు
- వెంటనే పోలీసులను ఆశ్రయించండి

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):**

మహిళలు, చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని యాదగిరిగుట్ట పట్టణ ఇన్‌స్పెక్టర్ బొడ్డుపల్లి భాస్కర్ అన్నారు. గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని కళ్యాణకట్ట వద్ద మహిళలు, చిన్నారుల భద్రతపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

**మహిళలు అప్రమత్తంగా ఉండాలి**

మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో తమ ప్రయాణ వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, రాత్రివేళల్లో నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేధింపులు, హింసకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



**చిన్నారులకు గుడ్ టచ్–బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలి**

చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను అర్థమయ్యేలా వివరించాలని ఇన్‌స్పెక్టర్ భాస్కర్ సూచించారు. ఎవరైనా అసౌకర్యానికి గురిచేసినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులకు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పేలా ప్రోత్సహించాలన్నారు. అపరిచితుల నుంచి బహుమతులు, ఆహార పదార్థాలు తీసుకోకుండా జాగ్రత్తలు నేర్పించాలని చెప్పారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను తల్లిదండ్రులు పర్యవేక్షిస్తూ సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఖాజా మొయినుద్దీన్, పోలీసు సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.

## సర్వోత్తమ్ రెడ్డి విజయానికి కాంగ్రెస్ శ్రేణుల సన్నద్ధం

**మోటకొండూరు, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):**

నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయమే లక్ష్యంగా మోటకొండూరు మండల కేంద్రంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం, ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, బీఎల్ఏలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకురాళ్లు, పాల సంఘాల చైర్మన్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు పట్టణ అధ్యక్షుడు బుగ్గ కొమరయ్య కోరారు.

## డ్రైవర్ లేకున్నా ఆగని అభివృద్ధి పనులు.. స్వయంగా ట్రాక్టర్ నడిపిన సర్పంచ్



**తుర్కపల్లి 22 ( వార్త వేదిక సూర్య ):**

గ్రామ అభివృద్దే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా దయ్యంబండ తండ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సుధాకర్ నాయక్ తన పనితీరుతో ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకూడదనే సంకల్పంతో, డ్రైవర్ అందుబాటులో లేకపోయినా సర్పంచ్ సుధాకర్ నాయక్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పనుల్లో పాల్గొనడం అభినందనీయం. గ్రామ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలనే బాధ్యతతో, తన శ్రమను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగడం ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. పదవి అంటే హోదా కాదు.. ప్రజలకు సేవ చేసే బాధ్యత అనే సందేశాన్ని తన ఆచరణ ద్వారా చాటుతున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తే గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందని ఈ ఘటన తెలియజేస్తోంది. గ్రామ అభివృద్దే లక్ష్యం.. ప్రజాసేవే ధ్యేయం.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు.

**అడ్డగూడూరు, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య)**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి బాలరాజు, ప్రధాన కార్యదర్శి నీరటి పరుశురాం, సంఘ నాయకులు నార బోయిన శ్రీను, నార బోయిన వెంకటేశం, దాసరి కృష్ణ, దాసరి బాల నరసయ్య, నారబోయిన కుమార్, పులేందర్, దాసరి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ.42 వేలకు పెంచాలి



**అక్టోబర్ 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో సీఐటీయూ మహాధర్నా**

**మహాధర్నా ప్రధాన డిమాండ్లు:**

* కనీస వేతనాన్ని రూ.42 వేలకు పెంచాలి.
* నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.
* జీవో నం.6ను అమలు చేయాలి.
* ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలి.
* కార్మికుల హక్కులను పరిరక్షించి, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి.

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):**

కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల పెంపు లక్ష్యంగా అక్టోబర్ 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద నిర్వహించే సీఐటీ యూ మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ పరిశ్రమ వద్ద గురువారం ప్రీమియర్ యూనియన్ నాయకులతో కలిసి మహాధర్నా గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధానాలను నిరసిస్తూ, ప్రధాన డిమాండ్ల సాధన కోసం మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 25న ప్రభుత్వ, ప్రైవేటు రంగ కార్మికులు, 26న ప్రభుత్వ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమేష్‌తో పాటు యూనియన్ ఆఫీస్ బేరర్లు, కమిటీ సభ్యులు, కాంట్రాక్టు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ఓటీ-1 డిస్ట్రిబ్యూటరీ కాలువ పనులు వెంటనే ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్‌కు ప్రజాప్రతినిధుల వినతి**

**తుర్కపల్లి 22 (వార్త వేదిక సూర్య ):**



కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్యాకేజీ–16లో భాగంగా మంజూరైన ఓటీ–1 (OT–1) డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. వెంకటాపురం సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, గుజ్జవానికుంట తండాకు చెందిన గుగులోత్ దూప్‌సింగ్ నాయక్, వెల్పల్లి సర్పంచ్ గుండె సిద్దులు కలిసి ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుర్కపల్లి మండల పరిధిలోని వెంకటాపురం, గుజ్జవానికుంట తండా, వెల్పల్లి, మల్లాపూర్ తదితర గ్రామాల రైతులకు ఈ కాలువ ద్వారా సాగునీరు అందే అవకాశం ఉందని తెలిపారు. కాలువ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాలువ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల్లోని వందలాది ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని, తద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఓటీ–1 డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతి.

**మోత్కూరు, అక్టోబర్ 22 ( వార్త వేదిక సూర్య):**

మోత్కూరు చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఇటీవల పోటీ చేసి గెలుపొందిన వంగరి రాములు ప్యానెల్ టీమ్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గురువారం స్థానిక చేనేత సహకార సంఘం నాయకులు మేనేజర్ వేముల నర్సయ్య కు పట్టణ చేనేత కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్ కూరపాటి రాములు, చేనేత కార్మిక సంఘం నాయకులు పసునూరి యాదయ్య, కొక్కుల సత్యనారాయణ, గుర్రం రవి, రేగోటి లక్ష్మీనారాయణ మహేశ్వరం ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి



## ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహం

- సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విజ్ఞప్తికి సానుకూల స్పందన
- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడికి సముచిత గుర్తింపు దిశగా అడుగులు



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్యకు సముచిత గౌరవం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడంతో పాటు ఆయనకు తగిన గుర్తింపు కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదన ముందుకు సాగుతోంది. విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య సేవలు, త్యాగాలకు మరింత గుర్తింపు లభించనుంది.

## పుష్కరిణిలో పడి నాలుగేళ్ల బాలిక మృతి

- స్వామివారి దర్శనానికి వచ్చిన కుటుంబంలో తీరని శోకం

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన ఓ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. కళ్యాణకట్ట సమీపంలోని లక్ష్మి పుష్కరిణిలో ప్రమాదవశాత్తు పడి నాలుగేళ్ల బాలిక మృతి చెందింది. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ పరిధిలోని బడంగ్‌పేటకు చెందిన ప్రవీణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం యాదగిరిగుట్టకు వచ్చారు. సాయంత్రం 6 గంటల సమయంలో కుటుంబ సభ్యులు పుష్కరిణిలో స్నానం చేస్తుండగా, ఆయన చిన్న కుమార్తె శివలింగం ఆధ్యత మెట్ల వద్ద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయింది. ఈత రాకపోవడంతో బాలిక నీటిలో మునిగిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో బాలికను బయటకు తీసి బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 8.32 గంటలకు బాలిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై యాదగిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని తండ్రికి అప్పగించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## భువనగిరి లో ఘనంగా ప్రారంభం అయిన ఉర్సు ఉత్సవాలు

**ఘనంగా దర్గా హజ్రత్ సిరాజ్ ఉద్దిన్ ఔలియ ఖాద్రీ గంధం ఊరేగింపు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య)**

భువనగిరి పట్టణంలోని స్థానిక మెమన్,గంజ్ మస్జిద్ ఆవరణ లో గల దర్గా హాజరత్ సిరాజ్ ఉద్దీన్ ఔలియా ఖాద్రీ,ఉర్సు ఉత్సవాలు దర్గా ముత వల్లి అమీన్ మెమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6,గంటలకు ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధ లతో నాతె షరీఫ్,పరిస్తు గంధం ఊరేగింపు భక్తుల, నడుమ బయలు దేరి దర్గా లో ప్రవేశించింది.అనంతరం దర్గా వద్ద పూల చాదర్, సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు జరిపి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దర్గా కమెటి సభ్యులు హనీఫ్ మెమన్ ఖాజా బషీరోద్దీన్ యూసుఫ్ సేట్b, ఇబ్రహీం బియబాని, అఫ్జల్ బియా బాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షరీఫ్ భాయ్,మొయిన్ నజీర్,ఎండీ సజ్జద్ మైమన్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ

## ఎస్ ఆర్ శంకరన్ జయంతి వేడుకలు



మోత్కూరు, అక్టోబర్ 22 ( వార్త వేదిక సూర్య);

గురుకులాల వ్యవస్థాపకులు ఎస్.ఆర్.శంకరన్ జయంతిని పురస్కరించుకొని మోత్కూరు సాంఘిక సంక్షేమ సంఘం గురుకుల పాఠశాల, కళాశాలలో సేర్వో నెట్ వర్క్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి నర్సయ్య మాట్లాడుతూ శంకరన్ గురుకులాలు స్థాపించడంతో అనేకమంది పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి ఎన్నో అత్యున్నతమైనట్టు వంటి ఉద్యోగాలు పొంది దేశ, రాష్ట్ర సేవలను కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ గురుకుల లో విద్యార్థులు చదువుకొని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని. పిలుపునిచ్చారు.శంకరన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎం.స్వామి, సేర్వో నెట్ వర్క్ జిల్లా ఉపాధ్యక్షులు బాలేంల నరేష్, జిల్లా కమాండర్స్ ఎర్రబెల్లి ప్రత్యూష, మండల నాయకులు హరికృష్ణ, సాంబరాజు,అయిలయ్య,ముత్యం, పల్లవి,నిశాంత్,చరణ్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత గంగమ్మ ఒడిలోకి



బీబీనగర్ మండలం అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య)

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల్ కొండమడుగులో అంగరంగ వైభవంగా దుర్గామాత నవరాత్రుల పురస్కరించుకొని ఈరోజు శోభయాత్ర జరుగుతున్న సందర్భంగా గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు నాయకులు గ్రామ ప్రజలు అందరు కలిసి గురువారం విజయవంతంగా తొమ్మిది రోజులు పురస్కరించుకొని ప్రత్యేక పూజ చేసి నా సందర్భంగా అమ్మవారిని ఊరేగింపు తీస్తూ గంగమ్మ ఒడిలోకి పంపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు గ్రామ ప్రజలు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దుర్గాదేవి లో గంగమ్మ ఒడిలోకి పంపించారు.

## రాచకొండ దసరా ఉత్సవాలు

**గట్టుప్పల్ అక్టోబర్ 22.వార్తవేదిక సూర్య:**

గట్టుప్పల మండల కేంద్రం లో ఈవెల్వి బాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాచకొండ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.సినీ జానపద కళాకారుల ఆట పాటలతో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బాస్కర్ మాట్లాడుతూ శివన్నగూడెం ప్రాజెక్టు తొందరగా పూర్తి చేసి మూగబోయిన మునుగోడు భూములకు ప్రాణం పోయలని అన్నారు.మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఈవెల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ చేయడానికి ముందు ఉంటుందని ప్రజల ప్రక్షాన ఉంటామని తెలిపారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కారు ఢీకొని మహిళ మృతి

**- పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా**



మోటకొండూరు, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య): కారు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటనలో తమకు న్యాయం చేయాలని కోరుతూ మృతురాలి బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఈ ఘటన జరిగింది. మండల కేంద్రానికి చెందిన వడ్డేబోయిన నర్సమ్మ (47) గ్రామంలో జరిగిన అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె కడుపు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అదే కారులో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. దీంతో మెరుగైన వైద్యం కోసం ఉప్పల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. అక్కడికి చేరుకున్న సీఐ శంకర్‌గౌడ్ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతురాలి బంధువు జంగవెల్లి జహంగీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కుమారస్వామి యాదవ్ తెలిపారు.

# నల్లగొండలో ఘనంగా పండుగ సాయన్న

# ముదిరాజ్ జయంతి వేడుకలు

**అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న**

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాబిన్‌హుడ్, అమరవీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174 వ జయంతి ఉత్సవాలను నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ నాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, దొరలు, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా బహుజనుల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పండుగ సాయన్న ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు.అంతకుముందు జిల్లా ముదిరాజ్ సంఘం, ముదిరాజ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న మున్సిపల్ పార్కు వద్ద పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు కలెక్టరేట్‌కు చేరుకుని అధికారిక జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నల్ల సోమలన్న ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి జిల్లా ముదిరాజ్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ విభాగంలోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు కేశబోయిన శంకర్ ముదిరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకట్ ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ కనుకు వెంకట నారాయణ ముదిరాజ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు చక్రహరి రామరాజు, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, ఉద్యోగులు, మహిళా సంఘం ప్రతినిధులు, పలువురు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలతో రైతులు

# తీవ్రంగా నష్టపోయారు



**ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా పొలాల్లో పర్యటించాలి**

**సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య)

వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు కోరారు. గురువారం నల్లగొండ మండలం చెర్లపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి, పత్తి పంటలను సీపీఐ(ఎం) నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. వరి పంటలో ధాన్యం దిగుబడి లేక రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు. పత్తి పంట కూడా వర్షాభావంతో దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడంతో చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులందరూ గ్రామాల్లో పర్యటించి పంట నష్టాలను స్వయంగా పరిశీలించాలని కోరారు. కేబినెట్ సమావేశాల్లో చర్చించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితిని తెలుసుకుని తక్షణ సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అందించే పరిహారంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, కొండ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి



**రైతులతో మాట్లాడుతున్న సీఈ బాలస్వామి**

రామన్నపేట అక్టోబర్ 22 (వార్తావేదిక సూర్య)

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సీఈ బాలస్వామి అన్నారు.మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గురువారం వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులు ఐలాపురం,చంద్రమోళిలతో మాట్లాడారు సమస్యల ఏమైనా ఉన్నాయా ,విద్యుత్ సరఫరా, పంటల కోతలపై ఆరాతీశారు.ఎలినీనో ప్రభావంతో ఏర్పడుతున్న ప్రతికూల పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని దీనివల్ల భూగర్భ జలాల వినియోగాన్ని తగ్గించడంతోపాటు వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని ఆదా చేయవచ్చని రైతులకు వివరించారు. సరఫరాలో అంతరాయం లేకుండా రైతులకు విద్యుత్ అందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించడం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవిఏ ట్రాన్స్పార్మర్ ను ఆయన ప్రారంభించారు. ఆయన వెంట డీఈ. డి.మల్లిఖార్జున్ , ఏడిఈ. కే.శ్రీకాంత్, ఏఈలు యం.కోటేశ్వరరావు, జి. నరసింహ,గ్రామ సర్పంచ్ యం.మల్లారెడ్డి ,ఉపసర్పంచ్ ఐలయ్య వార్డు సభ్యులు , కాంట్రాక్టర్ జి.రాంరెడ్డి సిబ్బంది యం.నటరాజ్, టి.అశోక్, కే.శ్రీనివాస్ రెడ్డి కే.సత్తిరెడ్డి, యం.సురేష్, యం.యాదగిరి, ఎండి.చాంద్ పాల్గొన్నారు.

## తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అధికారుల అవగాహన



అడ్డగూడూరు, అక్టోబర్ 22(వార్త వేదిక సూర్య)

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశానుసారం ఏలినో వాతావరణ పరిస్థితుల దృశ్య డి రేపాక, కొండం పేట గ్రామాల్లో వర్షాభావ పరిస్థితి, త్రాగునీటి, సాగునీటి సమస్యలు, చేపట్టవలసిన చర్యల గురించి గ్రామ సభలను నిర్వహించి మండల స్థాయి అధికారులు హాజరై తగు జాగ్రత్తలను రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరించడం జరిగింది. వరి పంట వేయకుండా, నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలు మాత్రమే వేయాలని, నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తీసుకోవాలని, భూగర్భ జలాలను పెంచాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి(జిల్లా మత్స్యశాఖ అధికారి) సుకీర్తి, ఎంపీడీవో శంకరయ్య, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీ ఓ జనార్దన్ రెడ్డి, వ్యవసాయ అధికారి పాండురంగ చారి, రేపాక సర్పంచ్ శ్రీకాంత్, మిషన్ భగీరథ ఏఈ రవి, ఏపీవో రవీందర్, ఇతర గ్రామస్థాయిలో అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు వేసుకోవాల



మోత్కూరు, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య) :

ఎల్ ని ఓ కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులపై గురువారం మండలంలోని పాటిమట్ల,ముషిపట్ల గ్రామపంచాయతీలలో గ్రామసభలను వివిధ శాఖాధికారులు పాల్గొని నిర్వహించారు. ఈ గ్రామ సభలకు ఆయా సర్పంచులు బండ రమ, పైళ్ల నర్సిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి. జ్యోతి, ఎంపీడీవో బాలాజీ నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రధానంగా ఎల్ ని ఓ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి వేసుకోవాలని కోరారు. నీటి వినియోగం తక్కువ ఉండే స్వల్పకాలిక పంటలు వేసుకోవాలని, త్రాగు నూటికి సంబంధించి గ్రామాలలో నీటి వృధాను అరికట్టాలన్నారు. నీటి పొదుపును పాటించాలని, విద్యుత్ శక్తికి సంబంధించి వ్యవసాయం గృహ అవసరాలకు సంబంధించిన విద్యుత్ పొదుపుగా వాడాలని సూచించారు. ఉపాధి హామీ కార్యక్రమానికి ప్రజలు, రావాలని భూగర్భ జలాలకు సంబంధించిన ఫారం ప్లాంట్స్ ప్రస్తుతం గుంతలు పర్ఫులేషన్ ట్యాంక్, రీఛార్జ్ బోర్వెల్ స్ట్రక్చర్స్ చిన్న నీటి కుంటలు, లాంటి పనులు తమ పొలాలలో చేసుకోవాలని గ్రామ సభల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫూఫ్ అలీ, వ్యవసాయ శాఖ అధికారి కీర్తి, గ్రామీణ నీటి సరఫరా అధికారులు అనూష,నితిన్ రెడ్డి.విద్యుత్,రెవెన్యూ, పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ వి బి జి రామ్ జి అధికారులు పాల్గొన్నారు.

# నార్లపూర్ నుంచి నీళ్లిస్తాం.. బీఆర్ఎస్ సవాల్

- రిజర్వాయర్‌ను సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
- కుడికిళ్ల వద్ద తుండు కట్ట తొలగించాలని డిమాండ్
- నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగిస్తే పూర్తి చేస్తామని ప్రకటన
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రభుత్వానికి ప్రశ్నలు



నాగర్‌కర్నూల్, అక్టోబరు 22 (వార్త వేదిక సూర్య):

నార్లపూర్ రిజర్వాయర్ నుంచి దిగువనున్న రిజర్వాయర్లకు నీటిని ఎలా తరలించాలో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన సవాల్‌కు స్పందిస్తూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి నార్లపూర్ రిజర్వాయర్‌ను సందర్శించారు. కుడికిళ్ల సమీపంలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న తుండు కట్టను పరిశీలించారు. ఈ కట్టలో కొంతభాగం మట్టిని తొలగిస్తే గురుత్వాకర్షణ శక్తి ద్వారా ఏదుల, వట్టెం, కరివెన రిజర్వాయర్లకు నీటిని తరలించే అవకాశం ఉందని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపడితే నీటిని దిగువ ప్రాంతాలకు చేర్చవచ్చని తెలిపారు. రైతులకు సాగునీరు అందించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. అయితే నీటి ప్రవాహానికి సంబంధించిన ఈ ప్రతిపాదన అమలుకు సాంకేతిక నిపుణుల పరిశీలన, సంబంధిత శాఖల అనుమతులు అవసరం. ప్రస్తుతం నార్లపూర్ ఎత్తిపోతల పథకంలో రెండు పంపులు మాత్రమే పనిచేస్తున్నాయని, పది పంపులు ఒకేసారి పనిచేస్తే కాలువ ద్వారా సుమారు 26 వేల క్యూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యం ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు పంపుల సామర్థ్యానికి అనుగుణంగా తుండు కట్టలో కొంతభాగం మట్టిని తొలగిస్తే నీరు సహజ ప్రవాహంతో దిగువ రిజర్వాయర్లకు చేరుతుందని వారు వాదించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి రైతుల ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరారు. నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న నిర్మాణాన్ని తొలగించే ముందు కాలువ సామర్థ్యం, నీటి మట్టాల వ్యత్యాసం, నిర్మాణ భద్రత, దిగువ ప్రాంతాలపై ప్రభావం వంటి అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుంది. సాంకేతికంగా సాధ్యమని నిర్ధారణ అయితేనే పనులను చేపట్టడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టు అప్పగిస్తే నార్లపూర్ నుంచి నీటిని తరలించి రిజర్వాయర్లను నింపే పనులను తాము దగ్గరుండి పూర్తి చేస్తామని నిరంజన్‌రెడ్డి ప్రకటించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు గత మూడేళ్లుగా ముందుకు సాగడం లేదని, ప్రభుత్వం వివిధ కారణాలు చూపుతూ రైతులకు సాగునీరు అందించడంలో జాప్యం చేస్తోందని విమర్శించారు. కుడికిళ్ల వద్ద ఉన్న తుండు కట్టను తొలగించడం ద్వారా నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పనులకు సంబంధించిన సాంకేతిక నివేదికలు, వ్యయ అంచనాలు, అనుమతులపై ప్రభుత్వం నుంచి అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా సుమారు 27 వేల ఎకరాల భూసేకరణ చేపట్టి, రూ.35 వేల కోట్ల వ్యయంతో ఏదుల, వట్టెం, కరివెన రిజర్వాయర్లను నిర్మించినట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ రిజర్వాయర్లలో మొత్తం 70 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉందని తెలిపారు.



ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తే సాగునీటి అవసరాలు తీరడంతోపాటు భూగర్భ జలాలు పెరిగి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే కారణంతో ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆరోపించారు. అయితే ప్రాజెక్టు ప్రస్తుత స్థితి, నిర్మాణ పురోగతి, రిజర్వాయర్ల వినియోగ సామర్థ్యం వంటి అంశాలపై అధికారిక వివరాలను పరిశీలించడం ద్వారా పూర్తి వాస్తవాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. శ్రీశైలం ప్రాజెక్టులో ప్రస్తుతం 60 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, అందులో 20 టీఎంసీలను ఎత్తిపోస్తే పంటలను కాపాడటంతోపాటు భూగర్భ జలాలను పెంచేందుకు అవకాశం ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడ్డారు. జూరాల ద్వారా శ్రీశైలం ప్రాజెక్టులోకి 245 టీఎంసీల నీరు చేరిందని, అందులో 100 టీఎంసీలకు పైగా నీరు వినియోగించుకోలేకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోయిందని వారు ఆరోపించారు. ఈ అంశాలపై నీటిపారుదల శాఖ అధికారిక గణాంకాలు, ప్రస్తుత నీటి నిల్వలు, ఇతర ప్రాంతాల నీటి అవసరాలు, ఎత్తిపోతల వ్యయం వంటి వివరాల ఆధారంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మంత్రి జూపల్లి కృష్ణారావు రాజకీయ విమర్శలకు బదులుగా రైతులకు నీరు అందించే మార్గాలపై దృష్టి సారించాలని నిరంజన్‌రెడ్డి కోరారు. నార్లపూర్ నుంచి దిగువ రిజర్వాయర్లకు నీటిని తరలించే ప్రతిపాదనపై ప్రభుత్వం స్పందిస్తేనే తదుపరి చర్యలపై స్పష్టత రానుంది.

# కొమురం భీమ్, పండుగ సాయన్నకు ఘన నివాళి

- హైడ్రా కార్యాలయంలో జయంతి వేడుకలు
- చిత్రపటాలకు పూలమాలలు వేసిన కమిషనర్ రంగనాథ్
- హక్కుల కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్న అధికారులు
- భావితరాలకు వారి పోరాట స్ఫూర్తి ఆదర్శమని వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య):

ఆదివాసీల హక్కుల సాధన కోసం పోరాడిన కొమురం భీమ్, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నిలబడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను హైడ్రా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో అణచివేతకు గురైన ప్రజల హక్కుల కోసం వారు చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. వారి త్యాగాలు, ధైర్యసాహసాలు, ప్రజల పట్ల అంకితభావం నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడిగా గుర్తింపు పొందారు. జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో నీరు, అడవి, భూమిపై ఆదివాసీలకు హక్కులు ఉండాలనే లక్ష్యంతో ఉద్యమించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవన హక్కులు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం పోరాడారు. ఆయన ఉద్యమం ఆదివాసీల హక్కుల చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. అన్యాయాన్ని ఎదిరించి, తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పండుగ సాయన్న కూడా అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నిలబడిన ప్రజా వీరుడిగా ప్రజల స్మృతిలో నిలిచారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తిగా ఆయనను స్మరించుకుంటారు. సమాజంలో సమానత్వం నెలకొనాలంటే ప్రతి ఒక్కరికీ గౌరవం, న్యాయం, అవకాశాలు లభించాల్సిన అవసరం ఉందనే భావన ఆయన పోరాటంలో ప్రతిబింబిస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ అన్యాయంపై పోరాటం, సమానత్వం కోసం తపన, పేదలు మరియు అణగారిన ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొమురం భీమ్, పండుగ సాయన్న చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం నిలబడిన వారి ధైర్యం, పోరాట పటిమ, అంకితభావం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇటువంటి మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ఈ జయంతి కార్యక్రమం ద్వారా ఇద్దరు పోరాట యోధుల సేవలను మరోసారి స్మరించుకున్నారు. చరిత్రలో వారు సాగించిన పోరాటాలను గుర్తుచేసుకోవడం ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యం, హక్కుల పట్ల అవగాహన పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ వంటి విలువలను భావితరాలకు అందించడంలో ఇటువంటి స్మరణ కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## యాదాద్రి భువనగిరి

# సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం

- భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి
- నెట్టెంపాడు పనుల్లో జాప్యాన్ని నివారించాలి
- రబీలో వరి సాగు వద్దంటూ రైతులకు అవగాహన
- వేసవి తాగునీటి అవసరాలకు జూరాల జలాలు నిల్వ చేయాలి



గద్వాల, అక్టోబరు 22 (వార్తా వేదిక సూర్య):

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేసి, పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణపై రెవెన్యూ, నీటిపారుదల, సర్వే శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో చేపట్టాల్సిన భూసేకరణ వివరాలను అడిగి తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ కీలకమైన అంశమని, ఈ ప్రక్రియలో జాప్యం జరిగితే పనుల పూర్తిపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేస్తూనే భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. శాఖల మధ్య సమన్వయం పెంచి నిర్ణీత గడువులోగా లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభమై చాలా సంవత్సరాలు గడుస్తున్నందున భూసేకరణలో ఇకపై జాప్యం జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ, నీటిపారుదల, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పనులను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. భూముల గుర్తింపు, సర్వే, సంబంధిత రికార్డుల పరిశీలన, పరిహారం చెల్లింపులకు సంబంధించిన ప్రక్రియలను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు. భూసేకరణకు సంబంధించిన అవార్డు ప్రక్రియ పూర్తయిన రైతులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం చేయకూడదని తెలిపారు. రైతులకు చట్టబద్ధంగా అందాల్సిన పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సూచించారు. రబీ సీజన్‌లో జూరాల జలాశయం పరిసర ప్రాంతాల్లోని రైతులు వరి సాగు చేయకుండా ముందస్తుగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం గ్రామసభలు నిర్వహించి, వేసవిలో తాగునీటి అవసరాలను వివరించాలని అధికారులను ఆదేశించారు. జూరాల జలాశయంలో అందుబాటులో ఉన్న నీటిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా తగినంత నీటిని నిల్వ ఉంచేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. జలాశయం నీటిని అనధికారికంగా మోటార్ల ద్వారా తోడుకునే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి వినియోగంపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని, రైతులకు ముందుగానే సమాచారం అందించి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రబీ సీజన్‌లో వరికి బదులుగా రైతులు తమ బోర్లు, బావుల్లో లభించే నీటి పరిమాణాన్ని బట్టి ఆరుతడి పంటలను సాగు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీరు అవసరమయ్యే పంటలను సాగు చేస్తే చివరి దశలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల పంటల ఎంపికలో నీటి పొదుపునకు ప్రాధాన్యమివ్వాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన సూచనలు అందించాలని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి జూరాల నీటి నిల్వల ప్రాధాన్యాన్ని వివరించాలని ఆదేశించారు. తాగునీటి అవసరాలు, సాగునీటి వినియోగం మధ్య సమతుల్యత పాటించడం ద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి సమస్యలను కొంతవరకు నివారించవచ్చని అభిప్రాయపడ్డారు. నీటి వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ కృష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, సర్వే సహాయ సంచాలకుడు నూకరాజు, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీనివాసులు, సంజీవ్ ప్రసాద్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల భూసేకరణలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ వారికి సూచించారు. రోజువారీ లక్ష్యాల సాధనపై దృష్టి సారిస్తూ పనుల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. ఒకవైపు సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడం, మరోవైపు జూరాల జలాలను వేసవి తాగునీటి అవసరాలకు అందుబాటులో ఉంచడం ద్వారా రైతులకు, ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

# అభివృద్ధి కొనసాగాలి

- అభివృద్ధి పనులే మా నిబద్ధతకు నిదర్శనం
- నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి అనిత
- కూటమి అభ్యర్థులకు మద్దతుగా భారీ ర్యాలీ
- స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి

అనకాపల్లి, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):

కోటవురట్ల ప్రాంత అభివృద్ధి నిరంతరం కొనసాగాలని, ప్రతి గ్రామం ప్రగతి పథంలో ముందుకు సాగాలని రాష్ట్ర హోంమంత్రి అనిత ఆకాంక్షించారు. ఎంపీపీ అభ్యర్థి శెట్టి గీత, జెడ్పీటీసీ అభ్యర్థి పురం నాగవేణి నామినేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని ప్రజలను కలిశారు. తమపై నమ్మకం ఉంచి మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించారు. కోటవురట్ల ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా హోంమంత్రి అనిత ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ వారి విజయానికి సహకరించాలని కోరారు. ప్రజల విశ్వాసమే తమకు బలమని పేర్కొంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. కోటవురట్ల ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తావించిన అనిత, జల్లూరు, పందూరు వంతెనల నిర్మాణ పనులను తమ నిబద్ధతకు నిదర్శనంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితే ప్రజలకు రోజువారీ ప్రయాణాలు సులభతరమవుతాయని, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి అవసరాలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఇప్పటికే చేపట్టిన పనులతో పాటు భవిష్యత్తులోనూ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని వెల్లడించారు. గ్రామాల మధ్య అనుసంధానం పెంపొందించడం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ద్వారా గ్రామాల అవసరాలను గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులకు అవకాశం ఉంటుందని అనిత తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి మద్దతు కోరడం ద్వారా అభ్యర్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారు. కోటవురట్లలో అభివృద్ధి కొనసాగింపు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ ప్రధాన అంశాలుగా హోంమంత్రి అనిత తన ప్రచార సందేశాన్ని వినిపించారు. జల్లూరు, పందూరు వంతెనలతో పాటు ఇతర అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ వివరాలను అనిత తన సామాజిక మాధ్యమ ఖాతాలో వెల్లడించారు.



### పేదల పక్షాన నిలిచి ఆధిపత్య శక్తులను ఎదిరించిన
# వీరుడు పండుగ సాయన్న..

**- పాలమూరు యూనివర్సిటీలో పండుగ సాయన్న అధ్యయన పీఠం ఏర్పాటుకు కృషి చేస్తా: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న పేద ప్రజల హక్కుల కోసం పోరాడి, ఆధిపత్య శక్తులను ఎదిరించిన వీరుడని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పండుగ సాయన్న 174వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని పద్మావ తి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నిజాం పాలన కాలంలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, అధికారుల దోపిడీకి



వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం సాగించారని పేర్కొన్నారు. సంపన్న వర్గాల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ పేదలకు అండగా నిలిచిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయ కమన్నారు. కేవలం సంపదను పేదలకు పంచిన వ్యక్తిగానే కాకుండా, నిరంకుశ అధికార వ్యవస్థను సవాలు చేసిన పోరాట యోధుడిగా పండుగ సాయన్న చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. సామాజిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పండుగ సాయన్న వీరోచిత గాథలను 12 మెట్ల కిన్నెర కళాకారులు జానపద రూపంలో ప్రజలకు చేరవేస్తున్నారని గుర్తుచేశారు. ఆయన జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తి, త్యాగాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

**పాలమూరు యూనివర్సిటీలో అధ్యయన పీఠం ఏర్పాటు..**

పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో పండుగ సాయన్న అధ్యయన పీఠం ఏర్పాటుకు కృషి



చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మన్యంకొండ దేవాలయం సమీపంలో పండుగ సాయన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం పండుగ సాయన్న చూపిన బాటలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, కార్పొరేటర్లు జ్యోతి, షబ్బీర్ అహ్మద్, ఉమర్ కొత్వాల్, రమేష్ రెడ్డి, అవేజ్, రమేష్ బాబు, నాయకులు రాజేందర్ రెడ్డి, గట్టు వెంకట్ రెడ్డి, నాచా శ్రీనివాస్, మైత్రి యాదయ్య, మున్నూరు రవి, నేహా శ్రీ, గుమ్మాల శ్రీనివాస్, వెంకట నర్సయ్య, వర్ద రవి, ఉమ్మడి జిల్లా ముదిరాజ్ సభ కన్వీనర్ మెట్టుకాడి శ్యాం, చందు యాదవ్, అబ్దుల్ హక్, రాచాల మురళి, తుప్పలి ఆంజనేయులు, సేవాదళ్ నాయకురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుమ్మల మమత..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన వీరుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను మహబూబ్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్ వద్ద ఉన్న పండుగ సాయన్న విగ్రహానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, కార్పొరేటర్లు జ్యోతి, షబ్బీర్ అహ్మద్, ఉమర్ కొత్వాల్, రమేష్ రెడ్డి, అవేజ్, రమేష్ బాబు పాల్గొన్నారు. అలాగే నాయకులు రాజేందర్ రెడ్డి, గట్టు వెంకట్ రెడ్డి, నాచా శ్రీనివాస్, మైత్రి యాదయ్య, మున్నూరు రవి, నేహా శ్రీ, గుమ్మాల శ్రీనివాస్, వెంకట నర్సయ్య, వర్దరవి, ఉమ్మడి జిల్లా ముదిరాజ్ సభ కన్వీనర్ మెట్టుకాడి శ్యాం, చందు యాదవ్, అబ్దుల్ హక్, రాచాల మురళి, తుప్పలి ఆంజనేయులు, సేవాదళ్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ తుల్జా భవాని అమ్మవారి పూజలు

**- భోగ్ భండారుతో భక్తిపారవశ్యం.. తండా ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):**

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం గుండ్య తండాలో లంబాడీల ఆరాధ్య దైవమైన శ్రీ తుల్జా భవాని అమ్మవారి పూజా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. తండాకు చెందిన వార్డు మెంబర్ పల్యా బుజ్జిబాయి, శంకర్ నాయక్ దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. లంబాడీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే భోగ్ భండారు కార్యక్రమాన్ని భక్తిపారవశ్యంతో నిర్వహించారు.





శ్రీ తుల్జా భవాని, మరియమ్మ అమ్మవార్ల కృపాక టాక్షాలు తమ కుటుంబాలపై, తండా ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో జీవించా లని, గుండ్య తండా సుభిక్షంగా వర్ధిల్లాలని భక్తులు వేడుకున్నారు. పూజలు, భోగ్ భండారు కార్యక్రమాలతో తండాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తరతరాలుగా వస్తున్న లంబాడీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ఈ పూజా మహోత్సవం ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్ర మంలో తండా వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

**- పేదల పక్షాన పోరాడిన యోధుడు పండుగ సాయన్న**
**- పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏల్పటి అశోక్ కుమార్..**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):**

చౌడాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏల్పటి అశోక్ కుమార్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కృష్ణ పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూ, నిజాం పాలనలో దొరలు, భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన పోరాడిన యోధుడు పండుగ సాయన్న అని పేర్కొన్నారు. పేదల హక్కుల కోసం పోరాడి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. పండుగ సాయన్న త్యాగం, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని



పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆర్ఐ రవినాయక్, చౌడాపూర్ సర్పంచ్ నవీన్, బీజేపీ మండల అధ్యక్షుడు బి. శ్రీనివాస్, మందిపాల్ సర్పంచ్ నాగరాజు, కొత్తపల్లి సర్పంచ్ రజిత నర్సింలు, వీరపూర్ సర్పంచ్ మధు రెడ్డి, విట్టలాపూర్ సర్పంచ్ చెనయ్య, చౌడాపూర్ ఉ పసర్పంచ్ రాజు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొర్ర రమేష్‌తో పాటు మాసయ్య, లింగం, చిన్నయ్య, సలీమ్, నరేష్, ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్

## మత్స్యశాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :**

ఈరోజు పాలెం గ్రామం తెలుగు మత్స్యశాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సొప్పరి కాశాన్న గారి ఆధ్వర్యంలో తెలుగు మత్స్య శాఖ సహకార సంఘం భవనం నందు పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు జంగం నారాయణ గారు సెక్రటరీ దొంతర మౌని నాగన్న క్యాషియర్ కొంకలి రామకృష్ణ. గౌరవ( అధ్యక్షుడు ) సో ప్పరి బాలస్వామి ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. అలాగే సంఘం మహిళలు పురుషులు యువకులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయడం జరిగినది.

## వేడుకల్లో ప్రమాదం.. విద్యార్థికి తీవ్ర గాయాలు

**- టపాసులు తలపై పడటంతో ఆరు కుట్లు.. భద్రతా ఏర్పాట్లపై స్థానికుల ఆగ్రహం..**



**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):**

మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కావేరమ్మపేటలో రావణ దహనం వేడుకల సందర్భంగా ప్రమాదం చోటుచేసుకుంది. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వడ్ల నరేంద్రాచారి అనే విద్యార్థి తలపై టపాసులు పడటంతో గాయపడ్డాడు. వైద్యులు అతడి తలకు ఆరు కుట్లు వేసినట్లు సమాచారం. వేడుకల నిర్వహణలో తగిన భద్రతా చర్యలు తీసుకున్నారా? అనే అంశంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో భారీగా టపాసులు పేల్చే కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజలకు రక్షణ కల్పించేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనపై మున్సిపల్ అధికారుల బాధ్యత, భద్రతా ఏర్పాట్లపై స్థానికులు, ప్రతిపక్ష నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

**బాధితుడిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు..**

విద్యార్థి గాయపడిన విషయం తెలుసుకున్న ముడా డైరెక్టర్ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బుక్క మహేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వైద్య ఖర్చులకు సహాయం చేయాలని బాధిత కుటుంబం కోరుతోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భవిష్యత్తులో బహిరంగ వేడుకల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పండుగ సాయిన్న ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి...

**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 22(వార్త వేదిక సూర్య):**



అణగారిన వర్గాల , హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు పండుగ సాయిన్న అని ఎమ్మెల్యే డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం నగర్ కర్నూల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండి పై పండుగ సాయన్న జయంతి సందర్భంగా మత్స్యకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పండుగ సాయన్న విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ని మత్స్యశాఖ పట్టణ అధ్యక్షులు బాబు శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పండుగ సాయన్న ఒక కులానికి ఒక మతానికి చెందినవాడు కాదని బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. పేదల ఆకలి బాధలు అర్థం చేసుకొని కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచిత వ్యక్తి పండుగ సాయన్న అని కొనియాడారు. కులమత బీరువాలు చూడకుండా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలబడిన వ్యక్తి పండుగ సాయన్న అని గుర్తు చేశారు. ముదిరాజ్ బిడ్డగా పుట్టి సామాజిక న్యాయం కోసం పోరాడిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మత్స్య శాఖ పట్టణ అధ్యక్షులు తెప్ప బాబు, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, గుడిపల్లి వెంకటయ్య, రుద్రయ్య, తెప్ప తిరుపతయ్య,నిరంజన్, చాపల వెంకటయ్య, కొండమూలి సైదులు,తెప్ప జనార్ధన్,మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, మత్స్యకార సోదరులు, జిల్లా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దపల్లి

## పండుగ సాయన్నకు జిల్లా ఎస్పీ ఘన నివాళి..

**పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న: ఎస్పీ డి.జానకి..**



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చేసిన పోరాటాలను, పేద ప్రజల కోసం ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ, పండుగ సాయన్న ప్రస్తుత మహబూబ్‌నగర్ జిల్లాలోని నవాబుపేట మండలం మెరుగోనిపల్లి గ్రామంలో జన్మించిన పాలమూరు ముద్దుబిడ్డ అని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల పక్షాన నిలిచి, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడిగా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.సంపన్న వర్గాల నుంచి సంపదను సేకరించి పేదలకు పంచిపెట్టిన వ్యక్తిగా పండుగ సాయన్నకు తెలంగాణ రాబిన్‌హుడ్ అనే పేరు వచ్చిందని అన్నారు. ఆనాటి సామాజిక పరిస్థితుల్లో పేదల పక్షాన నిలబడి, అన్యాయాలను ఎదిరించిన ఆయన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.పాలమూరు గడ్డపై జన్మించిన ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయడం, వారి ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ అన్నారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల పండుగ సాయన్న చూపిన నిబద్ధతను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏఓ రుక్మిణి భాయ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మోతిరామ్, ఆర్‌ఐ అడ్మిన్ కృష్ణయ్య, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలిలి

**జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, అక్టోబర్ -22, (వార్త వేదిక సూర్య):**

రైస్ మిల్లుల నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో లిఅదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతోలి కలిసి సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి బకాయిలు చెల్లించని డిఫాల్టర్ రైస్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లోగా బకాయిలు చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా సంబంధిత రైస్ మిల్లుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, సంబంధిత రైస్ మిల్లర్లు, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల లావాదేవీలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,జిల్లా జిల్లా మేనేజర్ శ్రీకాంత్,డి.సి. ఓ.శ్రీమాల,ఆర్డీఓ గంగయ్య,సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయి బాబా నూతన కమిటీ ఎన్నిక

**- ఆలయ పూజారి శ్రీనివాస్**



**మంథని, అక్టోబర్ -22:( వార్త వేదిక సూర్య ):**

మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం నూతన కమిటీని నియమించారు. ఆలయ నూతన కమిటీ అధ్యక్షురాలుగా మహావాది జలజ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పనకంటి మురళీధర్ రావు, కోశాధికారిగా మహావాది సతీష్ కుమార్, భజన మండలి కన్వీనర్ గా సిద్ధాంత లక్ష్మి శ్రీనివాస్, కో కన్వీనర్ గా పద్మజా పురుషోత్తమరావు, సేవా కన్వీనర్ గా శ్యామల రమేష్, వద్లకొండ సత్యనారాయణ, ప్రచార కన్వీనర్ గా కడియాల రాజన్న, భువనగిరి రమేష్, ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులుగా సజ్జనపు శ్యాం, సాయిని కృష్ణమూర్తి నియమించినట్లు ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ తెలిపారు. నూతన కమిటీ సభ్యులను శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ, సదన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎన్ హరిబాబు అభినందించారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులు, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**- రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్**

**- మండలానికి రెండు సర్వే బృందాల కేటాయింపు, వేగంగా రీ-సర్వే పూర్తికి ఆదేశం**

**- జీఓ 59, 76 పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**

**- హైకోర్టు కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన**

**- రెవిన్యూ అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవిన్యూ శాఖ కార్యదర్శి**

**పెద్దపల్లి, అక్టోబర్- 22: ( వార్త వేదిక సూర్య )**





భూభారతి దరఖాస్తులు, రీ-సర్వే వివిధ జీఓలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.

గురువారం భూభారతి పెండింగ్ అంశాలు, హైకోర్టు కేసులు, రీ-సర్వే ప్రోగ్రామ్, జీఓ 59, జీఓ 76 పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై హైదరాబాద్ నుంచి రెవిన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల రెవిన్యూ అదనపు కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, భూభారతికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైకోర్టు పరిధిలో ఉన్న భూ సంబంధిత కేసుల పరిష్కార ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రీ-సర్వే ప్రోగ్రామ్‌ను వేగవంతం చేసేందుకు గాను ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను కేటాయించాలని, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఓ 59, జీఓ 76లకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో జీఓ 59, జీఓ 76 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒక నిర్దిష్ట కాలమితిలో సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి సమీక్షలో రెవిన్యూ శాఖ కార్యదర్శి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో భూభారతి పెండింగ్ పనులను, రీ-సర్వేను ప్రాధాన్యతా క్రమంలో వేగవంతం చేస్తామని తెలిపారు.

మండలాల వారీగా రీ-సర్వే కోసం ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దించి, జీఓ 59, జీఓ 76 పెండింగ్ ఫైళ్లను గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య, సురేష్ ,కలెక్టరేట్ పరిపాలనాధికారి బి ప్రకాష్, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్, విజయ్, ఈశ్వర్ సంబంధిత రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలిచి పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,అక్టోబర్ - 22, (వార్త వేదిక సూర్య):**



పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నిజాం పాలన కాలంలో ప్రజలను దోపిడీ చేస్తున్న దొరలు, దేశ్‌ముఖ్‌లు, అధికారులు, సంపన్నులకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలిచి, సంప న్నుల వద్ద ఉన్న ఆస్తులను పేదలకు పంచిపె ట్టినందుకు ఆయన తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రసిద్ధి చెందారని పేర్కొన్నారు. పండుగ సాయన్న కేవలం సంపన్నుల నుంచి ఆస్తులను తీసుకొని పేదలకు పంచిపెట్టడానికే పరిమితం కాకుండా, ఆనాటి నిజాం పాలనలోని అధికార వ్యవస్థను ప్రశ్నించి, అధికారులను ఎదిరించారని తెలిపారు. తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించేందుకు ప్రయత్నించారని వివరించారు.ఆధిపత్య శక్తులైన దేశ్‌ముఖ్‌లు, కరణాలు, పటేళ్లు, భూస్వాముల కుట్రల కారణంగా పండుగ సాయన్న నిజాం ప్రభుత్వ హయాంలో హత్యకు గురయ్యారని ఆయన చరిత్రను స్మరించుకున్నారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు.పండుగ సాయన్న వీరోచిత పోరాట గాథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి జానపద గాయకులు 12 మెట్ల కిన్నెరపై ఆలపిస్తూ ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు.

ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్సీ డిఓ రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి.. మందులు, వైద్య పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచాలి**

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, అక్టోబర్ 22: ( వార్త వేదిక సూర్య )**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు.గురువారం సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు, మందుల నిల్వలు, వైద్య పరీక్షల నిర్వహణ, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు నిర్దేశించిన సమయానికి హాజరై, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని, రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని ఆదేశించారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

### మందులు, వైద్య పరీక్షల కిట్లు అందుబాటులో ఉండాలి

ఆసుపత్రిలో అవసరమైన మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ముందస్తుగా తగిన నిల్వలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. మందుల వినియోగం, నిల్వల వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా, రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పరీక్షల కిట్లను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, నిల్వలు తగ్గకముందే వాటిని సమకూర్చుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.

### ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

ఆసుపత్రి ఆవరణ, రోగుల వేచిచూసే ప్రదేశాలు, వైద్య పరీక్షల గదులు, వార్డులు, శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోగులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం సురక్షితంగా తొలగించాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రోగులకు అవసరమైన కనీస సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

### రోగులతో మర్యాదగా వ్యవహరించాలి

ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులతో వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. రోగుల సమస్యలను ఓపికగా విని, వారికి అందించే వైద్య సేవల గురించి స్పష్టంగా వివరించాలని తెలిపారు. రోగులకు వైద్య సేవల విషయంలో సరైన సమాచారం అందిస్తూ, వారి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచాలని, ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ, లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశించారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రోగుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఈ పర్యటనలో సంబంధిత డాక్టర్ లు,తదితరులు, పాల్గొన్నారు.

## ఎల్‌నినో గండాన్ని అధిగమిద్దాం తక్కువ నీటితో కూరగాయల సాగును ప్రోత్సహిద్దాం

**- జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్**

**పెద్దపల్లి, అక్టోబర్ 22, (వార్త వేదిక సూర్య):**



ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, తక్కువ నీటితో సాగయ్యే కూరగాయల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పెద్దపల్లి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ రైతులకు సూచించారు.రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా బెండ, అలసంద, గోరుచిక్కుడు, వంగ, మునగ, చిలగడదుంపతో పాటు అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోగల సాహూ వంటి టమాటా రకాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలని సూచించారు.ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి పంటను కాపాడుకోవడమే ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ప్రధాన లక్ష్యం కావాలని పేర్కొన్నారు.కూరగాయల సాగులోనేల నుంచి నీటి ఆవిరి నష్టాన్ని తగ్గించేందుకు మల్చింగ్ షీట్లను తప్పనిసరిగా వినియోగించాలని, తద్వారా నేలలో తేమను ఎక్కువకాలం నిలుపుకోవడంతో పాటు కలుపు మొక్కల పెరుగుదలను కూడా నియంత్రించవచ్చని వివరించారు.ప్రస్తుత నీటి కొరత పరిస్థితుల్లో పారుదల పద్ధతిలో నీటిని వృథా చేయకుండా, బిందు సేద్యం (డ్రిప్), తుంపర సేద్యం (స్ప్రింక్లర్) పద్ధతులను మాత్రమే అనుసరించాలని రైతులకు సూచించారు. నీటి లభ్యతను బట్టి పంట విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవాలని, నేలలో తేమను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మేరకే నీటిని అందించాలని తెలిపారు.అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, సరైన పంటలను ఎంచుకుంటే వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది" అని శ్యాంప్రసాద్ పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా నీటి పొదుపు సాంకేతికతలను అవలంబించాలని, పంటల ఎంపిక మరియు సాగు యాజమాన్యంపై అవసరమైన సాంకేతిక సలహాల కోసం సమీప ఉద్యానవన అధికారులను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య):**



నవాబుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పండుగ సాయన్న పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. నిజాం పాలన కాలంలో దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి, అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ధీరుడిగా ఆయన చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి పక్షాన నిలబడి ఆధిపత్య శక్తులను ఎదిరించిన వ్యక్తిగా పండుగ సాయన్న ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

### పేదల సంక్షేమమే లక్ష్యంగా సాగిన పోరాటం

తెలంగాణ చరిత్రలో పండుగ సాయన్న పేరు ప్రత్యేకంగా నిలిచిపోతుందని నాయకులు తెలిపారు. సంపన్న వర్గాల దోపిడీని ప్రశ్నిస్తూ పేదలకు న్యాయం జరగాలనే సంకల్పంతో ఆయన పోరాటం సాగించారని గుర్తుచేశారు. అందుకే ప్రజలు ఆయనను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుచుకుంటారని పేర్కొన్నారు. పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు, పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.సామాజిక అసమానతలు తొలగి, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం లభించినప్పుడే పండుగ సాయన్న ఆశయాలు నెరవేరుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆయన చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి

# భక్తిశ్రద్ధలతో ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారి చీరల వేలంలో మహిళలకు అదృష్టం!

### పల్లె చెరువులో అమ్మవారి నిమజ్జనం..
### భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా ఉత్సవాలు



రాజేంద్రనగర్, అక్టోంబర్ 22 (వార్త వేదిక సూర్య): మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం అమ్మవారి దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా ముగిశాయి. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, చివరి రోజు నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన పది చీరలను వేలం పాట నిర్వహించగా, పలువురు మహిళలు భక్తితో వాటిని దక్కించుకున్నారు. చీరలను పొందిన మహిళలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు సత్కరించి, అమ్మవారి చీరలను అందజేశారు. అనంతరం భక్తుల అమ్మవారి నామ స్మరణలు, పాటలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. ఆదర్శ కాలనీ పరిసరాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తుల జయజభక్తిశ్రద్ధలతో ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు.. అమ్మవారి చీరల వేలంలో మహిళలకు అదృష్టం!

**పల్లె చెరువులో అమ్మవారి నిమజ్జనం..**

**భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా ఉత్సవాలు**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 22 (వార్త వేదిక సూర్య): మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం అమ్మవారి దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా ముగిశాయి. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, చివరి రోజు నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన పది చీరలను వేలం పాట నిర్వహించగా, పలువురు మహిళలు భక్తితో వాటిని దక్కించుకున్నారు. చీరలను పొందిన మహిళలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు సత్కరించి, అమ్మవారి చీరలను అందజేశారు. అనంతరం భక్తుల అమ్మవారి నామస్మరణలు, పాటలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. ఆదర్శ కాలనీ పరిసరాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారిని పల్లె చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో కాలనీలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు, ఐకమత్యం, సోదరభావం, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి సహకరించిన భక్తులకు, మహిళలకు, కాలనీ ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు ముగిసినా, ఆమె ఆశీస్సులు ప్రతి ఇంటా ఆనందం, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆకాంక్షించారు.యధ్వానాల మధ్య అమ్మవారిని పల్లె చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో కాలనీలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు, ఐకమత్యం, సోదరభావం, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి సహకరించిన భక్తులకు, మహిళలకు, కాలనీ ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు ముగిసినా, ఆమె ఆశీస్సులు ప్రతి ఇంటా ఆనందం, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆకాంక్షించారు.



## వడ్త్య మాణికి మృతి చాలా బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్



దేవరకొండ అక్టోబర్ 22 ( వార్తా వేదిక సూర్య ): దేవరకొండ మండల పరిధిలోని వడ్త్య తండా గ్రామానికి చెందిన వడ్త్య మణికి మృతి చాలా బాధాకరం అని బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు. మణికి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించచి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట సర్పంచ్ బాల్ రామ్ నాయక్, స్థానిక ఉప సర్పంచ్ వడ్త్య పార్వతి - రఘు నాయక్, వడ్త్య దాసు , వడ్త్య బాలోజీ , మాజీ సర్పంచ్ బంగారి జగన్ నాయక్, వడ్త్య గిరి, శంకర్ నాయక్ , రవి , శ్రీను నాయక్ , నేనావత్ నాగార్జున , వడ్త్య సురేష్ , రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీస్ అమరవీరుల 67వ సంస్కరణ దినోత్సవ వేడుకలు

దేవరకొండ అక్టోబర్ 22(వార్త వేదిక సూర్య): దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 12 గంటలకు పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళిలతో పాటు జోహార్లు అర్పించినారు. అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారు అని అన్నారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా దళాలతో జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది భారతీయ పోలీసు జవాన్ల త్యాగానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్ ,పందిరి జ్యోతి, పందిరి వెంకన్న, జయలక్ష్మి, సాయి ఎస్ బి ఐ సీనయ్య, శివ, ఆకాష్, సన్నీ, శ్రీకాంత్, సబీర్, స్నేహాల్ ,క్రీడాకారులు కళాకారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కైలాసం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే బాలు నాయక్

### కైలాసం పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



పెద్ద అడిసర్లపల్లి అక్టోబర్ 22( విజన్ ఆంధ్ర ): కొండమల్లేపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ కైలాసం గారి మృతి పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కైలాసం గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, కైలాసం గారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన సేవలు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఒక మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన మరణం పార్టీ శ్రేణులకు తీరని లోటుగా మిగిలిపోతుందని అన్నారు. ఈ కష్టకాలంలో కైలాసం గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి అన్ని విధాలా మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. భగవంతుడు వారి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని, కైలాసం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి వేమన్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, తేరా సత్యం రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కైలాసం గారి మృతి

### కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి







దేవరకొండ అక్టోబర్ 22 ( వార్త వేదిక సూర్య ): కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన కొండమల్లేపల్లి మాజీ ఎంపీటీసీ కైలాసం గారి మృతి పట్ల కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కైలాసం గారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ, కైలాసం గారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, కైలాసం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బూడిగా శంకర్ నాయిని శుభాష్ రెడ్డి , నాయిని రమేష్ రెడ్డి తదితరులు పాల్గొని కైలాసం గారికి నివాళులర్పించారు

## ఎస్. వెంకటేష్ నేతృత్వంలో సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కాటేదాన్ బీఆర్ఎస్ శ్రేణులు



రాజేంద్రనగర్, అక్టోంబర్ 22 ( వార్త వేదిక సూర్య ): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ నేతృత్వంలో పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డికి శాలువా కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి, కాటేదాన్ డివిజన్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాళ్లు లక్ష్మీ రాజ్, ప్రసన్న, పద్మ, పుష్ప, భావన, శంకరమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్

### మార్కండేయ స్వామి ఆలయంలో అమ్మవారి చీరల వేలంపాటలో పాల్గొన్న ఎమ్మెల్యే





దేవరకొండ అక్టోబర్ 22( వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలోని నాలుగో వార్డులో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం దేవరకొండ పట్టణ పరిధిలోని మార్కండేయ స్వామి వారి ఆలయంలో కొలువుదీరిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన చీరల వేలంపాట కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దుర్గామాత కరుణాకటాక్షాలతో దేవరకొండ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పున్న శైలజ వెంకటేశ్వర్లు, మహ్మద్ రయీస్, మారుపాకుల సురేష్ గౌడ్, జింకల లింగయ్య, జింకల మధు, వనం నర్సింహా, జింకల మల్లయ్య, అన్నపూరి ఇస్తారి, మారుపల్లి కొండయ్య, జింకల చిన్న లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ చెరిపల్లి కైలాసం మృతి బాధాకరం

### రామావత్ రమేష్ నాయక్



దేవరకొండ అక్టోబర్ 22 ( వార్త వేదిక సూర్య): గురువారం ఉదయం తెల్లవారు జామున అనారోగ్యంతో కొండమల్లేపల్లి మాజీ ఎంపీటీసీ చెరిపల్లి కైలాసం మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ వారి స్వగృహానికి వేళ్ళి వారి ప్రార్థిదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు ఎప్పుడు ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండే మంచి వ్యక్తి మన మధ్యన లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

## దేవరకొండ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు





దేవరకొండ, అక్టోబర్ 22(వార్త వేదిక సూర్య: దసరా శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 9వ వార్డులో ప్రతిష్ఠించిన అమ్మవారిని దర్శించుకొని భక్తితో పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, రైతులు, కూలీలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. ప్రజల జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభాగ్యం నిండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దుర్గామాతను వేడుకున్నారు. దుర్గామాత కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, చెడుపై మంచి విజయం సాధించిన విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సౌభ్రాతృత్వం, ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అమ్మవారి దీవెనలతో ప్రజలందరికీ మేలు కలగాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, వాంకునావత్ బిక్కు నాయక్, మద్దిమడుగు రామస్వామి, గుద్దేటి మాదవి సత్యం, నల్లగాసు వీరయ్య, బొడ్డుపల్లి వరసాలా, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




రంగారెడ్డి

# కార్మికుల సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

## సీఐటీయూ మండల కన్వీనర్ జగన్ పోల్కంపల్లి పిలుపు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22 (వార్తా వేదిక - సూర్య): కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ జగన్ పోల్కంపల్లి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్, వెలిమినేడు గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ పోల్కంపల్లి మాట్లాడుతూ, కార్మికులు ఏళ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులకు భారంగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు రెండో పీఆర్సీని వర్తింపజేయడంతో పాటు కనీస వేతనంగా నెలకు రూ.30 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు సత్యనారాయణ, మహేందర్‌తో పాటు కార్మికులు పోచయ్య, నరసింహ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



### సామాజిక సమైక్యతకు ప్రతీకగా

# అలైబలై కార్యక్రమం

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, అక్టోబర్ 22(వార్త వేదిక సూర్య): పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే గొప్ప సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే అలైబలై కార్యక్రమం ప్రతి సంవత్సరం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా తో పాటు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక మాట్లాడుతూ..తెలంగాణలో ఇలాంటి సామాజిక ఐక్యతను ప్రతిబింబించే కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయాలని ఆకాంక్షించారు. అలైబలై కార్యక్రమం మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజల మధ్య ఆత్మీయతను, సోదరభావాన్ని పెంపొందించాలని కోరుకుంటూ నిర్వాహకులకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్



సికింద్రాబాద్, అక్టోబర్ 22(వార్త వేదిక సూర్య): బౌద్ధనగర్ డివిజన్‌లో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఊరేగింపు సందర్భంగా భక్తులు భక్తిపారవశ్యంతో పాల్గొని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లుగా గొల్ల శీను, కే. రాజు, బి. శ్రీశైలం నిర్వహించారు. ఈ వేడుకల్లో పి. వెంకటేష్, శేఖర్, వినయ్ కుమార్, బ్రహ్మచారి, చింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్, కొండలన్న, ఆనంద్ కుమార్, తౌటం సతీష్, పులి శివకుమార్, సన్నీ, సామల శివకుమార్, సామల రాజు, ఆమంచ వెంకటేష్, వైట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### బీజేపీ యువనాయకులు నోముల కార్తీక్ గౌడ్



యంజల్, అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య) : దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బీజేపీ యువనాయకులు నోముల కార్తీక్ గౌడ్ అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్ డివిజన్ ఇంజాపూర్ గాంధీ స్టాచ్ అమ్మవారి మరియు తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని మన్నెగూడ చలసాని గార్డెన్ లో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన నిమజ్జనానికి బీజేపీ నాయకులు నోముల కార్తీక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా బాగుండాలని అమ్మవారిని కోరారు. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ఈ ఏడాది వర్షాలు త్వరగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి నవరాత్రుల్లో తాము భాగస్వాములు కావడం ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. అన్నతరం ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నోముల కార్తీక్ గౌడ్ ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ, చింటూ, మహేందర్ రెడ్డి, బిట్, తరుణ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మహిళలకు గుడ్ న్యూస్.. టైలరింగ్, బ్యూటీషియన్ లో ఉచిత శిక్షణ!



రాజేంద్రనగర్, అక్టోంబర్ 22 ( వార్త వేదిక సూర్య ): బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళల కోసం పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చైతన్య వేదిక అధ్యక్షురాలు కేసు జాత ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ రంగాలలో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె వెల్లడించారు. అనుభవజ్ఞులైన నిపుణులచే ఈ శిక్షణ తరగతులు కొనసాగుతాయని పేర్కొన్నారు. నవంబర్ 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఈ శిక్షణలో నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్, పోచమ్మ దేవాలయం సమీపంలో గల బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఈ తరగతులు నిర్వహించ బడతాయని తెలిపారు. ఇతర వివరాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం 9848386491, 7842437240 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. తమ వేదిక ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవలను కొనసాగిస్తామని తెలిపారు. నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# అత్యంత వైభవంగా పింగళి రెడ్డి జన్మదినం



బీబీనగర్ మండల్ అక్టోబర్22 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా బిబినగర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగళి రెడ్డి జన్మదిన సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి మండల నాయకుడు అజ్గర్ అలీ మాట్లాడుతూ మల్లెల మాధుర్యం వలే మంచి మనసు కలిగిన మహారాజు గులాబీల గుబలింపు నిత్య అలల సవ్వడిలా ప్రజాసేవకే తన జీవితం అంకితం చేసిన ఆత్మీయులు అనితరసాధ్యులు నిరంబరుడు నిగర్వ నిస్వార్థ సేవకుడు ఈ గోలి పింగలుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమానికి మండల సింగిల్ విండో చైర్మన్ శ్యామ్ గౌడ్ సింగల్ విండో వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ చైర్మన్ సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి పింగళి అన్న సేవాదళ్ అధ్యక్షుడు మహినోదీన్ మాజీ ఎంపిటిసి మొన్నే బాల్రాజ్ ముల్లుగారం పాండు మండల గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు మండల నాయకులు సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామ గ్రామాన వచ్చి పింగల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.





### అంగడి పేట ప్రీమియం లీగ్ లో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి

# 40000వేల రూపాయలు మరియు షీల్డ్ అందజేత

### బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ అక్టోబర్ 22 ( వార్తా వేదిక సూర్య): పి ఏ పల్లి మండలం పరిధిలోని అంగడి పేట ఎక్స్ రోడ్ ప్రీమియం లీగ్ మండల స్థాయిలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ ట40000ఊ నల్లుబై వేల రూపాయలు మరియు షీల్డ్ ను మండల స్థాయి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా గెలుపు పొందిన జట్టుకు ప్రథమ బహుమతినీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అజ్మాపురం మాజీ సర్పంచ్ రామ కృష్ణ, ఘనపురం శంకర్ , వార్డు సభ్యులు సైదులు, నోముల యాదగిరి, జాగ్రూ బావోజీ, వార్డు సభ్యులు బీమా నాయక్,కొండలు, శివ ,ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వాసవి మాత విగ్రహం ఊరేగింపు

# ఆకట్టుకున్న మహిళ కోలాట ప్రదర్శన





దేవరకొండ అక్టోబర్ 22 (వార్తా వేదిక సూర్య ): కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వాసవి మాత దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టంగా వాసవి మాత విగ్రహం ఊరేగింపు కార్యక్రమానికి గురువారం పట్టణంలో అంగవైభంగా నిర్వహించినారు ఈ సందర్భంగా మహిళలు యువతి యువకులు చేసిన కోలాట ప్రదర్శన నృత్యాలు ఆకట్టుకున్నవి ఈ కార్యక్రమంలో నీల లక్ష్మయ్య రాచమల్ల నరసింహా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ఊరే జనార్ధన్ ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు కొత్త వెంకటేశ్వర్లు ఆర్గనైజషన్ సెక్రెటరీ దొడ్డి సుధాకర్ పీఏపల్లి మండల అధ్యక్షులు విడియాల రామయ్య దుండిగళ్ళ వెంకటేశ్వర్లు జిన్నం రామ్మూర్తి నీల శంకర్ ముచ్చర్ల కర్ణాకర్ నీల విజయ్ విడియాల నరేందర్ మారం వెంకన్న గోపి బొచ్చు శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి



దేవరకొండ అక్టోబర్ 22( వార్త వేదిక సూర్య ): నల్లగొండ జిల్లా నేరేడు దేవరకొండ నియోజకవర్గం నేరుడుగొమ్ము మండల పరిధిలోని గురువారం రోజున పెద్దమునిగల్ గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ తుల్జభవాని మరియు స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ లకు క్రికెట్ కిట్ అందజేసి అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి అనంతరం రెండూ అసోసియేషన్ సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం గా అడగానే క్రికెట్ కిట్టు ఇవ్వడం జరిగినది మంచి మనసుతో స్పందించిన జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారిపై వారి కుటుంబ సభ్యులపై ఆ అంబాభవాని అమ్మ వారి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతావత్ అంబాలి రవి, వినయ్, సురేష్, శేషు, మరియు గ్రామానికి సంబంధించిన నాయకులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ భద్రత, సమగ్రతకు అమిత్‌షా సేవలు ప్రశంసనీయం





రాజేంద్రనగర్, అక్టోంబర్ 22 ( వార్త వేదిక సూర్య ): కేంద్ర హోంమంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర మైసమ్మ చౌరస్తాలో రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భద్రత, సమగ్రత పరిరక్షణలో అమిత్ షా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. అమిత్ షా ఆయురారోగ్యాలతో, మరెన్నో సంవత్సరాలు దేశ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భద్రత, సమగ్రత పరిరక్షణలో అమిత్ షా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. అమిత్ షా ఆయురారోగ్యాలతో, మరెన్నో సంవత్సరాలు దేశ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పేదలకు అల్పాహారం పంపిణీ చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన ప్రధాన కార్యదర్శి పూనంచంద్, గోపి గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, అభినయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన
# మహనీయుడు పండుగల సాయన్న

## రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి

## సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాబిన్‌హుడ్ 174వ జయంతి వేడుకలు

రంగారెడ్డి, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య) : రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగల సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరై పండుగల సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి మాట్లాడుతూ.. దాదాపు 150 సంవత్సరాల క్రితం సమాజంలో చట్టపరమైన రక్షణలు పరిమితంగా ఉన్న సమయంలో నిజాం పాలనలోని నిరంకుశత్వం, భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలను ఎదిరించి, పేదలు మరియు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప మానవతావాది పండుగల సాయన్న అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను సహించలేక, పేద ప్రజల కోసం పోరాడి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఇంకా కొనసాగుతుండటం ఆందోళనకరమని ఆమె అన్నారు. ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతుండగా, పేదలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలంటే ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్టాలకు లోబడి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఐకమత్యం ఎంతో అవసరమని, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. పండుగల సాయన్న 174వ జయంతిని నిర్వహించుకుంటున్నప్పటికీ, ఆయన ఆశయాలైన సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాలకు న్యాయం వంటి లక్ష్యాలు నేటికీ పూర్తిస్థాయిలో నెరవేరలేదని అన్నారు. పేద ప్రజల పక్షాన నిలిచి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండుగల సాయన్న మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం మెరుగోనిపల్లి గ్రామంలో సాయమ్మ, అనంతయ్య దంపతులకు ముదిరాజ్ కుటుంబంలో జన్మించారని ఆయన వివరించారు. చిన్నతనం నుంచే



మల్లయుద్ధం, గ్రామీణ క్రీడల్లో పాల్గొంటూ దృఢమైన శరీరదారుఢ్యాన్ని పెంపొందించుకున్న సాయన్న, అప్పటి నిజాం పాలనలో భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, ఇతర ఆధిపత్య వర్గాల దోపిడీని, పేద ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలను చూసి చలించిపోయారని తెలిపారు. పంటలు పండిన తర్వాత పేద రైతుల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేయడం, వారి భూములను లాక్కోవడం వంటి అన్యాయాలను ఎదిరించేందుకు సాయన్న తన స్నేహితులతో కలిసి ఒక దళాన్ని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. సంపన్నుల నుంచి దోచుకున్న సంపదను పేదలకు పంచడంతో పాటు, పేద ప్రజల వివాహాలకు బంగారం అందించి వారికి అండగా నిలిచేవారని వివరించారు. ప్రజల్లో సాయన్నకు పెరుగుతున్న ఆదరణను సహించలేని ఆధిపత్య వర్గాలు నిజాం పాలకులతో కలిసి కుట్రపూరితంగా ఆయనను హతమార్చాయని పేర్కొన్నారు. ధనవంతుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన బహుజన వీరుడు పండుగల సాయన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిపాలన అధికారి సునీల్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేశురాం, ముదిరాజ్ మహాసభ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు కాకి వేణుగోపాల్, కాకి లక్ష్మణ్, ఆనియన్ ముదిరాజ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## దుర్గాదేవికి ఘనంగా ఒడిబియ్యం



చౌటుప్పల్ అక్టోబర్ 22 వార్తా వేదిక సూర్య : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో దసరా ఉత్సవాల్లో సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి మండపం వద్ద గురువారం కాలనీవాసులు మహిళా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం బోసి మహిళలందరూ నివాళులు అర్పించారు. దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం అమ్మవారి చీరలో వేలం వేశారు. రాత్రి అమ్మవారి శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నిర్వాహకులు కాలనీ ప్రజలు, శాంతినగర్ కాలనీ అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్ మరియు అంకిరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్ మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.



## తెలంగాణ అభివృద్ధికి రాజకీయాలకు
## అతీతంగా కలిసి పనిచేయాలి

**మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి**

**అలయ్ బలయ్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య): తెలంగాణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కొనసాగిస్తూ వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దత్తన్న అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, తాను అనేక సంవత్సరాలుగా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీల పాత్రతోపాటు ప్రజల ఆకాంక్షలు కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన సమయంలో రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చిన ప్రజలు, ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

### ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమేనని, అయితే ఎన్నికలు ముగిసిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే అందరి ప్రధాన లక్ష్యం కావాలని మంత్రి అన్నారు. తెలంగాణ అభివృద్ధి ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదని, అది రాష్ట్ర ప్రజలందరి ఆకాంక్ష అని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి తెలంగాణ అభివృద్ధిపై చర్చించాలనే గొప్ప సంకల్పంతో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె విజయలక్ష్మికి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేదిక ద్వారా రాష్ట్ర అభివృద్ధిపై వివిధ రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను పంచుకోవాలని, భవిష్యత్తులో తెలంగాణకు అవసరమైన దిశానిర్దేశంపై చర్చించాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## సింగరేణి పరిరక్షణకు బీఆర్ఎస్ నిరంతర పోరాటం

**సింగరేణి కార్మిక గర్జన విజయవంతం చేసిన నేతలకు కేటీఆర్ అభినందనలు**

హైదరాబాద్, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య): సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు బొగ్గు గని కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడటంతోపాటు సంస్థను బలహీనపరిచే ప్రయత్నాలను అడ్డుకుంటామని తెలిపారు. కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్నారు. గోదావరిఖనిలో ఇటీవల నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన సభ విజయవంతమైన నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. సింగరేణి ప్రాంత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నేతలు పాల్గొన్నారు. సంస్థ ప్రస్తుత పరిస్థితులు, కార్మికుల సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణ, కార్మిక సంఘం బలోపేతంపై చర్చించారు.

**టెండర్ల వ్యవహారాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి**

సింగరేణిలో అవకతవకలు, టెండర్ల వ్యవహారాలు, బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, సంస్థకు రావాల్సిన నిధుల అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని కేటీఆర్ సూచించారు. గోదావరిఖని సభలో ప్రస్తావించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. సింగరేణి విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని కూడా ప్రశ్నించాలని పేర్కొన్నారు.

**కార్మిక సంక్షేమంపై విస్తృత ప్రచారం**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, లాభాల్లో వాటా, వారసత్వ ఉద్యోగాలు, వైద్య సదుపాయాలు, కార్మిక కుటుంబాలకు అందించిన ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేటీఆర్ సూచించారు. లాభాల వాటా, బోనస్, ఇతర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రశ్నించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు.

**టీబీజీకేఎస్ బలోపేతంపై దృష్టి**

సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు. సింగరేణి ప్రాంతంలో పార్టీని బలోపేతం చేస్తూ కార్మికులకు మరింత అండగా నిలవాలని కేటీఆర్ సూచించారు. గోదావరిఖనిలో కార్మిక గర్జన సభను తక్కువ సమయంలో సమన్వయంతో విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘం నేతలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, సంక్షేమ కార్యక్రమాల పునరుద్ధరణ, టీబీజీకేఎస్ బలోపేతమే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

## పత్తి కొనుగోళ్లకు సర్వం సిద్ధం.. కేంద్రాలు ప్రారంభించండి

- రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోండి
- మార్కెట్ ధరల వ్యత్యాసంపై సమీక్ష..
- పత్తి ఆధారిత పరిశ్రమల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి: మంత్రి తుమ్మల



హైదరాబాద్, అక్టోబర్ 22 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో 2026--27 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోలు కేంద్రాలను గత ఏడాది మాదిరిగా ప్రారంభించి, రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో గురువారం మార్కెటింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పత్తి సాగు, ఉత్పత్తి అంచనాలు, మార్కెట్ ధరలు, భారత పత్తి సంస్థ (సీసీఐ) కొనుగోళ్ల ఏర్పాట్లపై సమీక్షించారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడటం ప్రభుత్వ ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### రాష్ట్రంలో 29.43 లక్షల టన్నుల ఉత్పత్తి అంచనా

ప్రస్తుత సీజన్‌లో తెలంగాణలో 48.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరగగా, 29.43 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అధికారులు అంచనా వేశారు. గత సీజన్‌లో 50.73 లక్షల ఎకరాల్లో సాగు జరగగా, 28.33 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. దేశవ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 271.06 లక్షల ఎకరాల్లో సాగు, 133.04 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

### క్వింటాల్‌కు రూ.8,667 కనీస మద్దతు ధర

కేంద్ర ప్రభుత్వం పత్తికి క్వింటాల్‌కు రూ.8,667 కనీస మద్దతు ధర ప్రకటించగా, తెలంగాణలో ప్రస్తుతం మోడల్ మార్కెట్ ధర సుమారు రూ.9,000గా ఉందని అధికారులు వివరించారు. మార్కెట్ ధర కనీస మద్దతు ధర కంటే ఎక్కువగా ఉంటే రైతులు బహిరంగ మార్కెట్లో విక్రయించుకోవచ్చని, ధర తగ్గినప్పుడు సీసీఐ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవచ్చని మంత్రి తెలిపారు. పత్తిలో తేమ శాతం, నాణ్యత ఆధారంగా సీసీఐ నిబంధనల ప్రకారం ధర నిర్ణయిస్తారని పేర్కొన్నారు.

### 335 జిన్నింగ్ మిల్లులు కొనుగోలు కేంద్రాలుగా గుర్తింపు

గత సీజన్‌లో 122గా ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రాల సంఖ్యను ఈసారి 133కు పెంచినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 30 జిల్లాల్లో 335 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా గుర్తించినట్లు వివరించారు. కేంద్రాల్లో నాణ్యత పరీక్షలు, జిన్నింగ్, బేళ్ల తయారీ, గోదాములకు రవాణా, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. కొనుగోళ్లను పర్యవేక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### పత్తి ఆధారిత పరిశ్రమల విస్తరణకు చర్యలు

గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పత్తి గింజల ప్రాసెసింగ్ యూనిట్లు, స్పిన్నింగ్ పరిశ్రమల సంఖ్య, సామర్థ్యం తక్కువగా ఉండటం ధరలపై ప్రభావం చూపుతోందని అధికారులు వివరించారు. దీంతో పత్తి ప్రాసెసింగ్, స్పిన్నింగ్, నూనె పరిశ్రమల విస్తరణకు అవకాశాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీల వివరాలు సేకరించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

### డిజిటల్ సేవలతో రైతులకు సౌలభ్యం

పత్తి కొనుగోళ్లలో పారదర్శకత కోసం కపాస్ కిసాన్ యాప్, ఆన్‌లైన్ చెల్లింపులు, రైతుల వివరాల ధ్రువీకరణ విధానాలను అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్ 21 నాటికి 12,75,185 మంది రైతులకు సంబంధించిన 21,58,938 వివరాలను యాప్‌తో అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. నమోదు వివరాల్లో సమస్యలుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. కౌలు రైతులు కూడా అవసరమైన పత్రాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. రైతుల సహాయార్థం 1800-599-5779 టోల్‌ఫ్రీ నంబర్, 8897281111 వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. రైతు వేదికల వద్ద తేమ శాతం పరీక్షించే పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్కెట్ ధరలను పరిశీలించి, కనీస మద్దతు ధర కంటే ఎక్కువ లభించినప్పుడు బహిరంగ మార్కెట్లో, ధర తగ్గినప్పుడు నిబంధనలకు అనుగుణంగా సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించుకోవాలని మంత్రి రైతులకు సూచించారు. కొనుగోళ్లలో పారదర్శకత, సకాలంలో చెల్లింపులు, మెరుగైన సౌకర్యాలు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలు..
## పద్మశాలి పురంలో ఘనంగా
## సాంస్కృతిక కార్యక్రమాలు

**ఆకట్టుకున్నకిశోరి వికాస్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**

**ఉత్సాహంగా అమ్మవారి నిమజ్జనోత్సవం..**

**విద్యార్థులకు బహుమతులు అందజేత**







రాజేంద్రనగర్, అక్టోంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) : శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ పరిధిలోని పద్మశాలి పురంలో అమ్మవారి మండపం వద్ద సేవా భారతి కిషోరి వికాస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు వివిధ దేవతల, చారిత్రక పురుషుల వేషధారణలతో చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చిన్నారులు ప్రదర్శించిన ప్రతిభ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించి, బహుమతులను అందజేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి నిమజ్జనో త్సవ కార్యక్రమం కనులపండువగా, భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. యువతలో సాంస్కృతిక విలువలు, దైవభక్తి పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 22 ( వార్త వేదిక సూర్య ): కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కోరారు. గురువారం సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి అనుమానిత కేసుల గుర్తింపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని 14 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి బృందం రోజుకు 50 ఇళ్లను సందర్శించి, కుటుంబంలోని ప్రతి ఒక్కరినీ పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా స్పర్శ తెలియని మచ్చలు ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పొంటారావు మాట్లాడుతూ, చర్మంపై తెల్లటి మచ్చలు, రాగి రంగు మచ్చలు, కనుబొమ్మలు లేదా వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్లలో స్పర్శ తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే కుష్టు వ్యాధి అను మానితులుగా గుర్తించాలని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి, అనుమానితులను గుర్తించి వారి వివరాలను వైద్యులకుఅందజేయాలనిసూచించారు. అనంతరం అనుమానితులను వైద్యులు, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారులు పరీక్షించి వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బహుళ ఔషధ చికిత్స అందజేస్తారని వివరించారు. కుష్టు వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా వాడితే వ్యాధి నయమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (కుష్టు వ్యాధి, ఎయిడ్స్) డాక్టర్ పాపారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సత్యవతి, వైద్య అధికారి సునీతా రెడ్డి,. కమ్యూనిటీ ఆరోగ్య అధికారులు పరమేశ్వరం, శ్రీనివాసులు, ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీధర్, శ్రీనివాసులు, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారులు సుదర్శన్ రెడ్డి, తిండా నాయక్, డీపీఎంఒ లింగ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ, ఆరోగ్య సహాయ కురాలు మల్లీశ్వరి, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సినిమా




# ప్రభాస్ పుట్టినరోజున ఫౌజీ ప్రత్యేక కానుక!

హైదరాబాద్, అక్టోబరు 22 (వార్తా వేదిక సూర్య): అగ్ర కథానాయకుడు ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులకు ప్రత్యేక కానుక అందించేందుకు 'ఫౌజీ' చిత్ర బృందం సిద్ధమవుతోంది. అక్టోబరు 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ప్రత్యేక దృశ్యాలను విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన రవిశంకర్ వెల్లడించారు. మౌళి కథానాయకుడిగా నటించిన 'దొంగ నా కొడుకు' చిత్రం ప్రచార చిత్రాన్ని విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు.

## కథా నేపథ్యంపై రానున్న స్పష్టత

ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ' చిత్రంపై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనా లు నెలకొన్నాయి. అయితే ఇప్పటివరకు ఈ సినిమా కథాంశం, ప్రభాస్ పోషిస్తున్న పాత్రకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో బయటకు రాలేదు. ఈ నేపథ్యంలో పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్న ప్రత్యేక దృశ్యాలపై ఆసక్తి పెరిగింది. ఈ చిన్న వీడియో ద్వారా సినిమా కథ ఏ నేపథ్యంలో సాగుతుంది? ప్రభాస్ పాత్ర స్వభావం ఎలా ఉంటుంది? అన్న విషయాలపై అవగాహన కల్పించనున్నట్లు రవిశంకర్ తెలిపారు.

## పెద్ద వీడియో కాదంటున్న నిర్మాత

ప్రభాస్ పుట్టినరోజు కానుకగా విడుదల చేసే వీడియోపై అభిమానులు మరీ ఎక్కువ అంచనాలు పెట్టుకోవద్దని రవిశంకర్ సూచించారు. ఇది సినిమా మొత్తాన్ని పరిచయం చేసే భారీ ప్రచార చిత్రం కాదని, కథా నేపథ్యాన్ని, కథానాయకుడి పాత్రను పరిచయం చేసే చిన్న దృశ్యాల సమాహారమేనని వివరించారు. అయినప్పటికీ ఈ వీడియోలో చూపించే సన్నివేశాలు, ప్రభాస్ రూపం, పాత్రకు సంబంధించిన వివరాలు అభిమానుల్లో ఆసక్తిని పెంచే అవకాశం ఉంది.

## అభిమానుల్లో భారీ ఆసక్తి

ప్రభాస్ ప్రతి పుట్టినరోజునా ఆయన సినిమాలకు సంబంధించిన ప్రత్యేక ప్రకటనలు, ప్రచార చిత్రాల కోసం అభిమానులు ఎదురుచూస్తుంటారు. ఈసారి 'ఫౌజీ' నుంచి ఎలాంటి దృశ్యాలు రానున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకు రహస్యంగా ఉంచిన కథా నేపథ్యంపై ఈ వీడియో కొంత స్పష్టత ఇస్తుందనే అంచనాలు ఉన్నాయి. అక్టోబరు 23న విడుదల కానున్న ఈ ప్రత్యేక దృశ్యాల కోసం ప్రభాస్ అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.




## సంబరాల ఏటి గట్టు విడుదలపై ఒత్తిళ్లు!

హైదరాబాద్, అక్టోబరు 22 ( వార్తా వేదిక సూర్య): మెగా కథానాయకుడు సాయి దుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటి గట్టు' చిత్రం విడుదల తేదీ ఇప్పుడు టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. 2027 సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం గతంలో ప్రకటించింది. అయితే పండుగ సమయంలో విడుదల చేయాలన్న నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి తమకు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని నిర్మాత చైతన్య రెడ్డి వెల్లడించడం కలకలం రేపుతోంది. ఈ వ్యాఖ్యలతో చిత్ర పరిశ్రమలో విడుదల తేదీల చుట్టూ నెలకొన్న పోటీపై చర్చ మొదలైంది.

### సంక్రాంతి విడుదలపై నిర్మాత వ్యాఖ్యలు

'హనుమాన్' చిత్రంతో విజయాన్ని అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రాన్ని 2027 జనవరిలో విడుదల చేయనున్నట్లు గతంలో ప్రకటించారు. సంక్రాంతి బరిలో తమ సినిమాను నిలపాలన్న నిర్ణయం కొందరికి నచ్చలేదని నిర్మాత చైతన్య రెడ్డి తెలిపినట్లు సమాచారం. సంక్రాంతి కాకుండా మరో విడుదల తేదీని ఎంచుకోవచ్చుగా అంటూ కొందరు ఫోన్ చేసి ప్రశ్నించారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రకటించిన తేదీకి సినిమాను ఎలా విడుదల చేస్తారో చూస్తామంటూ పరోక్ష హెచ్చరికలు చేసినట్లు ఆరోపించారు. ఈ పరిణామాలు తమపై ఒత్తిడి పెంచుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు కథనాలు వెల్లడిస్తున్నాయి.

### విడుదల తేదీల చుట్టూ పోటీ

సంక్రాంతి తెలుగు చిత్ర పరిశ్రమకు అత్యంత కీలకమైన విడుదలల కాలంగా భావిస్తారు. సెలవులు, పండుగ వాతావరణం కారణంగా ఈ సమయంలో పెద్ద సినిమాలను విడుదల చేసేందుకు నిర్మాతలు ఆసక్తి చూపుతుంటారు. ఒకే సమయంలో పలు భారీ చిత్రాలు విడుదలైతే థియేటర్ల కేటాయింపులు, ప్రేక్షకుల ఆదరణ, వసూళ్ల విషయంలో పోటీ పెరుగుతుంది.



# నిర్మాతగా.. చార్మీ కౌర్ బిజీ

హైదరాబాద్, అక్టోబరు 22 (వార్తా వేదిక సూర్య): ఒకప్పుడు తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న కథానాయిక చార్మీ కౌర్ ప్రస్తుతం నిర్మాణ రంగంలో కొనసాగుతున్నారు. 'మాస్', 'లక్ష్మి', 'పౌర్ణమి', 'రాఖీ', 'మంత్ర', 'జ్యోతిలక్ష్మి' వంటి చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. కథానాయికగా అవకాశాలు తగ్గిన తర్వాత సినిమాల నిర్మాణంపై దృష్టి సారించారు. తాజాగా సామాజిక మాధ్యమాల్లో చార్మీకి సంబంధించిన ఓ ఫొటో చర్చనీయాంశంగా మారడంతో అభిమానులు ఆమె గురించి మరోసారి మాట్లాడుకుంటున్నారు.

## విభిన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు

చార్మీ కౌర్ తన సినీ ప్రయాణంలో గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లోనూ మెప్పించారు. వరుస చిత్రాల్లో నటిస్తూ ఒక దశలో తెలుగు చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు సంపాదించారు. 'మంత్ర' వంటి చిత్రాలతో తనలోని నటనా ప్రతిభను చాటుకున్నారు. కథానాయికగా ప్రేక్షకులను అలరించిన ఆమె.. ఆ తర్వాత నటనకు కొంత దూరమై తెరవెనుక బాధ్యతలు చేపట్టారు.

## పూరి జగన్నాథ్‌తో కలిసి నిర్మాణ రంగంలోకి

ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్‌తో కలిసి చార్మీ 'పూరి కనెక్ట్స్' నిర్మాణ సంస్థలో భాగస్వామిగా కొనసాగుతున్నారు. ఈ సంస్థ ద్వారా పలు చిత్రాల నిర్మాణంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరి కలయికలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' చిత్రం మంచి విజయాన్ని అందుకోవడంతో నిర్మాణ రంగంలోనూ చార్మీకి గుర్తింపు లభించింది. కథానాయికగా కెమెరా ముందు కనిపించిన ఆమె.. ఇప్పుడు చిత్ర నిర్మాణానికి సంబంధించిన పనులతో బిజీగా ఉంటున్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అభిమానులతో అనుబంధం

సినిమాల్లో నటించడం తగ్గించినప్పటికీ చార్మీ సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. తన తాజా చిత్రాలు, వ్యక్తిగత విశేషాలను ఎప్పటికప్పుడు పంచుకుంటూ ఉంటారు. ఫిట్‌నెస్, తన రూపురేఖల విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటంతో ఆమె పోస్టులు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. ఒకప్పుడు కథానాయికగా అలరించిన చార్మీ.. ఇప్పుడు నిర్మాతగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ సినీ రంగంలో చురుకుగా ఉన్నారు.

---

# క్రీడలు



# శాంసన్ విధ్వంసం.. 23 బంతుల్లోనే అర్ధశతకం!

హైదరాబాద్, అక్టోబరు 22 ( వార్తా వేదిక సూర్య): న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో భారత ఓపెనర్ సంజూ శాంసన్ చెలరేగుతున్నాడు. కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగిన అతడు 23 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. శాంసన్ దూకుడుతో భారీ లక్ష్య ఛేదనలో వేగంగా పరుగులు సాధిస్తోంది.

## 23 బంతుల్లోనే అర్ధశతకం

ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సంజూ శాంసన్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఫోర్లు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 23 బంతుల్లోనే 50 పరుగుల మార్కును అందుకున్నాడు. టీ20ల్లో అతడికి ఇది 11వ అర్ధశతకం కావడం విశేషం.

## పవర్‌ప్లేలో భారత్ జోరు

న్యూజిలాండ్ తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. దీంతో భారత్ ముందు 226 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్య ఛేదనలో భారత ఓపెనర్లు వేగంగా ఆడారు. అభిషేక్ శర్మ 12 బంతుల్లో 29 పరుగులు చేసి ఔటయ్యాడు.

## ఏడు ఓవర్లలో 101 పరుగులు

తాజా సమాచారం అందే సమయానికి భారత్ ఏడు ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 101 పరుగులు చేసింది. సంజూ శాంసన్ 50 పరుగులతో, తిలక్ వర్మ రెండు పరుగులతో క్రీజులో ఉన్నారు. శాంసన్ ఇదే దూకుడు కొనసాగిస్తే భారత్ లక్ష్యాన్ని సులభంగా చేరుకునే అవకాశాలున్నాయి. అయితే భారీ లక్ష్యాన్ని అందుకోవాలంటే భారత బ్యాటర్లు చివరి వరకు ఇదే వేగాన్ని కొనసాగించాల్సి ఉంటుంది.

# టీ20ల్లో భువీ ప్రపంచ రికార్డు.. సౌథీని వెనక్కి నెట్టి!



హైదరాబాద్, అక్టోబరు 22 ( వార్తా వేదిక సూర్య): భారత పేసర్ భువనేశ్వర్ కుమార్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. న్యూజిలాండ్‌తో తొలి టీ20 మ్యాచ్ ద్వారా నాలుగేళ్ల విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేసిన భువీ.. పవర్‌ప్లేలో అత్యధిక డాట్ బాల్స్ వేసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ మాజీ పేసర్ టిమ్ సౌథీ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. తొలి ఓవర్లోనే సత్తా క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరుగుతున్న తొలి టీ20లో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు భువనేశ్వర్ కుమార్ తొలి ఓవర్ వేశాడు. ఆ ఓవర్‌లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి మూడు బంతులను పరుగులేమీ రాకుండా అడ్డుకున్నాడు. ఈ ప్రదర్శనతో అంతర్జాతీయ టీ20ల్లో పవర్‌ప్లే సమయంలో అత్యధిక డాట్ బాల్స్ వేసిన పూర్తి సభ్య దేశాల బౌలర్ల జాబితాలో అగ్రస్థానానికి చేరాడు.

## సౌథీ రికార్డు బద్దలు

భువనేశ్వర్ కుమార్ పవర్‌ప్లేలో ఇప్పటివరకు 680 డాట్ బాల్స్ వేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీంతో 679 డాట్ బాల్స్‌తో రెండో స్థానంలో ఉన్న టిమ్ సౌథీని వెనక్కి నెట్టాడు. ఈ జాబితాలో జింబాబ్వే బౌలర్ రిచర్డ్ నగరవా 674 డాట్ బాల్స్‌తో మూడో స్థానంలో ఉన్నాడు.

**టీ20 పవర్‌ప్లేలో అత్యధిక డాట్ బాల్స్ వేసిన బౌలర్లు:**

- భువనేశ్వర్ కుమార్ (భారత్) - 680
- టిమ్ సౌథీ (న్యూజిలాండ్) - 679
- రిచర్డ్ నగరవా (జింబాబ్వే) - 674
- షాహీన్ అఫ్రిది (పాకిస్థాన్) - 625
- బ్లెస్సింగ్ ముజరబానీ (జింబాబ్వే) - 614
- అర్ష్‌దీప్ సింగ్ (భారత్) - 576
- జస్ప్రీత్ బుమ్రా (భారత్) - 569


నమన్ ధీర్ మెరుపులు...

# కివీస్‌పై భారత్ ఉత్కంఠ విజయం!

హైదరాబాద్, అక్టోబరు 22 ( వార్తా వేదిక సూర్య): న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత విజయాన్ని అందుకుంది. 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చివరి వరకు ఉత్కంఠ నెలకొనగా, నమన్ ధీర్ మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. మరో రెండు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని అందుకుంది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం సాధించింది.

## 15 బంతుల్లో 42 పరుగులు

చివరి దశలో నమన్ ధీర్ విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత విజయాన్ని ఖాయం చేశాడు. కేవలం 15 బంతుల్లోనే ఐదు ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో అజేయంగా 42 పరుగులు చేశాడు. 280 స్ట్రైక్‌రేట్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కీలక సమయంలో అతడు చూపిన దూకుడు భారత్‌కు విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర పోషించింది.

## శాంసన్, అభిషేక్ మెరుపు ఆరంభం

భారీ లక్ష్య ఛేదనలో భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్‌కు 93 పరుగులు జోడించి జట్టుకు గట్టి పునాది వేశారు. అభిషేక్ శర్మ 12 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 29 పరుగులు చేసి ఔటయ్యాడు. మరోవైపు సంజూ శాంసన్ 33 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 67 పరుగులు సాధించాడు. ఆరంభంలోనే వీరిద్దరూ విరుచుకుపడటంతో భారత్ లక్ష్య ఛేదనలో దూసుకెళ్లింది.

## శ్రేయాస్ అయ్యర్ కీలక ఇన్నింగ్స్

భారత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా బాధ్యతాయుతంగా ఆడాడు. 28 బంతుల్లో 42 పరుగులు చేసి జట్టు విజయానికి సహకారం అందించాడు. కీలక సమయంలో వికెట్లు పడినా భారత బ్యాటర్లు పోరాటాన్ని కొనసాగించారు. చివర్లో నమన్ ధీర్ మెరుపులు తోడవడంతో భారత్ లక్ష్యాన్ని చేరుకుంది.

## భారీ స్కోరు చేసిన న్యూజిలాండ్

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఫిన్ అలెన్ 24 బంతుల్లో 45 పరుగులు చేయగా, గ్లెన్ ఫిలిప్స్ 40 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సర్లతో అజేయంగా 82 పరుగులు సాధించాడు. టిమ్ సీఫెర్ట్ 17 బంతుల్లో 24, డారెల్ మిచెల్ 28, బెవన్ జాకబ్స్ 31 పరుగులు చేశారు. చివరి 30 బంతుల్లో కివీస్ 67 పరుగులు సాధించి భారీ లక్ష్యాన్ని భారత్ ముందు ఉంచింది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన భువనేశ్వర్ కుమార్ ఈ మ్యాచ్‌లో వికెట్ తీయలేకపోయాడు. అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, మయాంక్ యాదవ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. భారత బ్యాటర్లు అద్భుతంగా రాణించడంతో భారీ లక్ష్యాన్ని ఛేదించి జట్టుకు విజయాన్ని అందించారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya.yadadri@gmail.com**